Bhavani Publication Trust
https://prajatheerpudaily.com

# ప్రజాతీర్పు
The people's Verdict
తెలుగు జాతీయ దినపత్రిక

రిపోర్టర్లు కావలెను
అధునాతన సాంకేతికతతో..
ఎప్పటి వార్తలు అప్పుడు అందించేందేందుకు
మీ ముందుకు వచ్చిన
ప్రజా టెలివిజన్
యూట్యూబ్ చానల్‌లో పని చేయుటకు
రిపోర్టర్లు కావలెను. ఎలాంటి టార్గెట్లు ఉండవు.
నిత్యనూతనంగా వార్తలు, లైవ్‌లు అందించడమే మీ పని..
సంప్రదించండి: 8309979541, 9494659622
ప్రజా TV PRAJA TELEVISION The People's Favour
మా యూట్యూబ్ చానల్‌ను సపోర్ట్ చేయండి
8309979541
ప్రజా టెలివిజన్
తాజా వార్తలు, అప్‌డేట్,
లైవ్ ప్రోగ్రామ్‌ల కోసం లైక్, షేర్, సబ్‌స్క్రైబ్

సంపుటి : 26 | సంచిక : 290 | హైదరాబాద్ | గురువారం 03 సెప్టెంబరు 2026 | పేజీలు : 8 | వెల : రూ. 1/-

Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR

# తెగని పంచాయితీ.. తగ్గని సురేఖ!

## హైకమాండ్ నిర్ణయంపై తీవ్ర ఉత్కంఠ

- ఢిల్లీలో రోజంతా భేటీల మీద భేటీలు
- తొలుత మహేశ్‌గౌడ్, మీనాక్షితో కేసీ వేణుగోపాల్ సమావేశం
- సుస్మిత వ్యాఖ్యలతో ప్రభుత్వం, పార్టీలో గందరగోళం నెలకొందన్న పీసీసీ చీఫ్... అనంతరం సీఎంతో కలిసి ఖర్గే వద్దకు వెళ్లిన నేతలు
- సురేఖను కేబినెట్ నుంచి తప్పించాలన్న రేవంత్, మహేశ్!
- అందరూ వెళ్లిపోయాక ఏఐసీసీ అధ్యక్షుడితో సురేఖ భేటీ



తెలంగాణ మంత్రి కొండా సురేఖ వ్యవహారం ఢిల్లీ వేదికగా మరింత ముదిరింది. వివాదం అధిష్టానం వద్దకు చేరినా బుధవారం ఏమీ తేల్లేదు. సురేఖపై చర్యలు తీసుకునేలా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ వర్గం తీవ్రంగా ప్రయత్నిస్తుండగా..మరోవైపు సురేఖ కూడా తన వాదన గట్టిగా విన్పించారు.



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 02 (ప్రజాతీర్పు)**

పైగా హైకమాండ్ పెద్దలతో భేటీ తర్వాత కూడా ఏమాత్రం తగ్గనట్టుగా వ్యాఖ్యలు చేయడంతో పరిస్థితి మరింత జఠిలంగా మారిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. దీంతో ఈ విషయంలో హైకమాండ్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనే దానిపై పార్టీ వర్గాల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ఏఐసీసీ ప్రధాన కార్యాలయం

-2వ పేజీలో



# ‘అయోధ్య’ ట్రస్ట్ తొలి సీఈవోగా జితేంద్ర మిశ్రా

## 5,585 దరఖాస్తులను ఏఐ,మాన్యువల్‌గా పరిశీలించి.. మిశ్రా పేరు ఖరారు

‘ఆపరేషన్ సింధూర్’లో వెస్ట్రన్ ఎయిర్ కమాండ్‌కు నాయకత్వం

39 ఏళ్లపాటు వాయుసేనలో సేవలు

**లక్నో, సెప్టెంబర్ 2**

‘ఆపరేషన్ సింధూర్’ సమయంలో వెస్ట్రన్ ఎయిర్ కమాండ్‌కు నాయకత్వం వహించిన ఎయిర్ మార్షల్ (రిటైర్డ్) జితేంద్ర మిశ్రాను అయోధ్య రామాలయ నిర్వహణ, కార్యకలాపాలను పర్యవేక్షించే ‘శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్’కు తొలి సీఈఓగా బుధవారం నియమించినట్లు ట్రస్ట్ అధికారులు తెలిపారు. 5,585 దరఖాస్తుల నుంచి ఎంపిక చేసిన ముగ్గురు అభ్యర్థుల

-2వ పేజీలో



# వెయ్యి రోజుల్లో కాంగ్రెస్ చీటింగ్

## ఇది 420 ప్రభుత్వం!

- ఆరు గ్యారెంటీలతో మోసం..
- 420 హామీలతో గొంతు కోత
- కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబరు 02 (ప్రజాతీర్పు)**

తెలంగాణలో రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలన పూర్తి చేసుకున్నా ప్రజలకు చేసిందేమీ లేదని, ప్రతి విషయంలోనూ మోసం చేసిన ‘420 ప్రభుత్వం’గా మిగిలిపోయిందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. ఆరు గ్యారంటీలు, 420 సబ్ గ్యారంటీల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల గొంతు కోసిందని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తిచేసుకున్న సందర్భంగా బుధవారం ఆయన ఒక ప్రకటనలో మండిపడ్డారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, రైతులు, విద్యార్థులు, మహిళలు, నిరుద్యోగులు.. ఇలా ప్రతి

-2వ పేజీలో



# మళ్లీ భగ్గుమన్న పశ్చిమాసియా

## ఇరాన్‌పై క్షిపణులు, డ్రోన్ల వర్షం కురిపించిన అమెరికా

- 12 మంది మృతి.. 68 మందికి గాయాలు
- పెళ్లి వేడుకపై దాడిలో నాలుగేళ్ల చిన్నారి, నలుగురి మృతి
- తక్షణమే ఇరాన్ ప్రతీకార చర్యలు

పశ్చిమాసియాలో ఇరాన్, అమెరికా మధ్య ఉద్రిక్తతలు ఒక్కసారిగా పెచ్చురిల్లాయి. ఇరుపక్షాల మధ్య మళ్లీ దాడులు, ప్రతిదాడులు మొదలయ్యాయి. మంగళవారం ఇరాన్‌లో ఓ పెళ్లి వేడుక జరుగుతున్న ఇంటితో సహా పలు లక్ష్యాలపై అమెరికా సైన్యం విరుచుకుపడింది. భారీ సంఖ్యలో క్షిపణులు, డ్రోన్లు ప్రయోగించింది.

-2లో

# ఆగని మృత్యుఘోష

## నేపాల్‌లో 1,244కు చేరిన మృతుల సంఖ్య

- ఇంకా ఐదువేలకు పైనే గల్లంతు
- 6,541మందిని రక్షించిన సహాయక బృందాలు
- మృతదేహాల గుర్తింపు, అప్పగించడంలో జాప్యం
- భారత్‌కు ప్రధాని బాలేన్ షా ధన్యవాదాలు



**ఖాట్మాండు, సెప్టెంబర్ 2**

నేపాల్ వరదల్లో మరణించిన వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. వరద సంభవించిన జిల్లాల్లో ఎక్కడ చూసినా బురదలో శవాల దిబ్బలే కనిపిస్తున్నాయి. వరద ప్రళయంలా విరుచుకుపడి ఈ ప్రాంతంలో మరణమృదంగం కొనసాగించింది. ఎనిమిది రోజులైనా నేపాల్‌లో మృత్యుఘోష ఇంకా ఆగడం లేదు. బుధవారం నాటికి 1,244కు మృతుల సంఖ్య చేరింది. ఇంకా ఆచూకీ లభించని వారి సంఖ్య ఐదువేలకు పైగానే ఉంది. వీరిలో 583 మంది విదేశీయులు, 83 మంది భద్రతా సిబ్బంది కూడా ఉన్నారు. మరోపక్క కురుస్తున్న వర్షాలతో ప్రధాన నదుల్లో పెరుగుతున్న నీటిమట్టాలు ప్రజలను తీవ్ర భయభ్రాంతాలకు గురిచేస్తోన్నాయి.

నేపాల్‌లో సంభవించిన భారీ ఆకస్మిక వరదల కారణంగా మరణించిన వారి సంఖ్య బుధవారం నాటికి 1,244కు చేరిందని, దాదాపు 5000 మందికి పైగా ఇంకా గల్లంతయ్యారని అధికారులు తెలిపారు. వర్షం, శిథిలాల మధ్య సహాయక చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. నేపాల్‌లోని

-2వ పేజీలో

# కేసీఆర్ రాజీనామా చేస్తే తట్టుకొనే దమ్ముందా?

## ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కేటీఆర్ సూటిప్రశ్న

- కేసీఆర్ రాజీనామాతో ఢిల్లీ దిగి వచ్చి తెలంగాణ ఇచ్చింది
- మా అధినేతే లేకపోతే రేవంత్‌కు సీఎం పదవి వచ్చేది కాదు
- ప్రజల ఆశీర్వాదంతో కేసీఆర్ మళ్లీ సీఎంగా అసెంబ్లీకి వస్తారు
- రాష్ట్ర సంపద కోసం కుక్కల్లా సీఎం, మంత్రుల కొట్లాట
- చంద్రబాబుకు చెంచాగిరీ చేస్తూ తెలంగాణ జలాల అప్పగింత
- కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనపై చార్జిషీట్ విడుదల




**హైదరాబాద్, సెప్టెంబరు 02 (ప్రజాతీర్పు)**

బీఆర్ఎస్ అధినేత, ఉద్యమ నాయకుడు కేసీఆర్‌కు రాజీనామాలు కొత్త కాదని.. ఆయన రాజీనామాతోనే ఢిల్లీ దిగి వచ్చి తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.తారక రామారావు గుర్తుచేశారు. కేసీఆర్ లేకపోతే రేవంత్‌కు సీఎం పదవి ఉండేది కాదన్నారు. కేసీఆర్‌ను రాజీనామా చేయాలనే నైతిక అర్హత రేవంత్‌కు లేదన్నారు. కేసీఆర్ రాజీనామా చేస్తే రేవంత్‌రెడ్డి లాంటి అర్భకుడికి తట్టుకొనే శక్తి ఉందా? అని ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డి మురికి మాటలు వినేందుకే కేసీఆర్ అసెంబ్లీకి రావాలా అని ప్రశ్నించారు. ప్రజల ఆశీర్వాదంతో

-2వ పేజీలో



# ప్రభుత్వ హామీల విఫలంపై బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా

## అమలు కానీ హామీలతో ప్రజలను మోసగించిన కాంగ్రెస్

### మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

**(ఎలుక భగవాన్ యాదవ్,ప్రజాతీర్పు, ఎండపల్లి)సెప్టెంబర్ 02:**

తెలంగాణ రాష్ట్రంలో అమలుకు సాధ్యం కానీ మోసపూరితమైన హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం హామీల అమలులో పూర్తిగా విఫలమై ప్రజలకు మొండి “చేయి“ చూపిందని రాష్ట్ర మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆరోపించారు. బుధవారం ధర్మపురి నియోజకవర్గ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ప్రభుత్వ వెయ్యి రోజుల పాలనలో హామీల ప్రకారంగా ప్రజలకు బాకీ పడిన సొమ్మును బాకీ కార్డులు ప్రచురించి పంపిణీ చేశారు. 420 హామీల అమలు బాకీ ఫ్లెక్సీలు ప్రదర్శిస్తూ భారీ ర్యాలీ, ధర్నా, రాస్తారోకో నిర్వహించి నిరసన తెలిపారు. ఈ

-2వ పేజీలో

# ఆగని మృత్యుఘోష

(మొదటి పేజీ తరువాయి)

ఒక్క చిత్వాన్ జిల్లాలోనే అత్యధికంగా 348 మృతదేహాలను వెలికితీశారు. 6,541 మందిని సహాయక బృందాలు కాపాడి సురక్షిత ప్రాంతాలకు తరలించాయి. నేపాల్ పోలీసుల వివరాల ప్రకారం, చిత్వాన్ నుంచి 348 మృతదేహాలు, నవల్పరాసి తూర్పు నుంచి 217, నవల్పరాసి పశ్చిమ నుంచి 190 మరియు నువాకోట్ నుంచి 155 మృతదేహాలను వెలికితీశారు. అలాగే గోర్ఖా నుంచి 66, ధాడింగ్ నుండి 59, రసువా నుంచి 45, తనహు నుంచి 38 మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. 1,113 మృతదేహాలకు పోస్ట్మార్టం, చట్టపరమైన గుర్తింపు ప్రక్రియలు పూర్తయ్యాయని, 95 మృతదేహాలను బంధువులకు అప్పగించామని పోలీసులు తెలిపారు. తప్పిపోయిన తమ బంధువులను గుర్తించడంలో కుటుంబాలకు సహాయపడటా నికి, 911 గుర్తుతెలియని మృతదేహాల వివరాలను నేపాల్ పోలీస్ వెబ్‌సైట్‌లో అప్లోడ్ చేశారు. గల్లంతైన వారి కోసం 7,912 మంది పోలీసు సిబ్బంది నాలుగు జిల్లాల్లో నిర్విరామంగా విధులు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. మృతదేహా లను గుర్తించడం, అప్పగించడంలో తీవ్ర జాప్యం చోటు చేసుకుంటుంది. వరదల్లో గుర్తుతెలియని మృతదేహాలు నీరు, బురదలో ఎక్కువకాలం ఉండటంతో కుళ్లిపోతు న్నాయి. దీంతో వాటిని గుర్తించడం కష్టంగా మారడంతో మృతదేహా లను పూడ్చిన చోట ప్రత్యేక నెంబరింగ్ వేస్తున్నారు. డీఎన్ఏ వివరాలను భద్రపరుస్తున్నారు. మరోవైపు రోజురోజుకూ మృతదేహాల సంఖ్య పెరుగుతుండడంతో ఆసుపత్రుల్లోని పోస్టుమార్టం వార్డులు కూడా సరిపోవడం లేదని యంత్రాంగం పేర్కొంది.

నేపాల్ వరదలపై పార్లమెంట్‌లో ఆ దేశ ప్రధాని బాలేన్ షా తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ప్రజలను రక్షించడమే తమ ప్రధాన ప్రాధాన్యత అన్నారు. క్లిష్ట సమయంలో దేశానికి అండగా ఉండాలని దేశ ప్రజలకు పిలుపునిచ్చారు. ఇప్పటి వరకు మొత్తం 11,993 మందిని రక్షించగా,



3,916 మంది ఇంకా గల్లంతయ్యారని, 95 మృతదేహాలను కుటుంబాలకు అప్పగించామని చెప్పారు. నేపాల్ మంత్రులు, ప్రజాప్రతినిధులంతా ఒకనెల వేతనం విరాళంగా ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

26న వరద సంభవించిన అనంతరం గంటలోపే అత్యవసర సమావేశాన్ని నిర్వహించామని తెలిపారు. తక్షణం సహాయం చేసిన భారత్, చైనాలకు బాలేన్ షా ధన్యవాదాలు తెలిపారు. హెలికాప్టర్లు, రెస్క్యూ బృందాలను రంగంలోకి దింపామన్నారు. ప్రాజెక్టు నిర్మాణ సొరంగాలలో చిక్కుకున్న 900 కార్మికుల కోసం భారత బృందాలు భారీ ఎత్తున గాలింపు చర్యలు చేపడుతున్నాయని చెప్పారు. మరోవైపు చైనా గిరాంగ్ సరిహద్దు రహదారిని తెరిచిందన్నారు. ఇంకోవైపు అమెరికాకు చెందిన క్రైసిస్ రెస్పాన్స్ ఇంటర్నేషనల్ సంస్థకు చెందిన 13 మంది సభ్యుల బృందం కూడా నేపాల్‌కు చేరుకుందని పార్లమెంట్‌కు బాలేన్ షా వివరించారు. ఈ సంక్షోభ సమయంలో బాధిత ప్రజలకు ధైర్యం, మద్దతు, భరోసా ఇవ్వాలని బాలేన్ షా నాయకులకు సూచించారు. ఆగస్ట్ 26న తొలివిడత భారత్ సీ జే విమానంలో 10 టన్నుల సహాయ సామాగ్రిని నేపాల్‌కు పంపింది. ఆగస్ట్ 27న సీ17లో 37.5 టన్నులు, ఆగస్ట్ 28న మూడో విడతలో 10 టన్నుల సామాగ్రితోపాటు 11మంది ప్రత్యేక వైద్యుల బృందం, ఆగస్ట్ 30న నాలుగో విడతలో 11 టన్నుల సహాయ సామాగ్రితోపాటు, ఫోరెన్సిక్స్ నిపుణులు, సొరంగంలో రెస్క్యూ పరికరాలు, సెప్టెంబర్ 2న సహాయక సామాగ్రితో పాటు, 11 మంది సభ్యుల సాంకేతిక బృందాన్ని నేపాల్‌కు పంపించింది. నేపాల్‌లోని వివిధ ప్రాంతాల్లో కురిసిన వర్షాల కారణంగా మూడు ప్రధాన నదులలో నీటి ప్రవాహాలు హెచ్చరిక స్థాయిని దాటాయి. దీంతో దేశంలోని మధ్య, పశ్చిమ, తూర్పు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నేషనల్ డిజాస్టర్ రిస్క్ రిడక్షన్ అండ్ మేనేజ్మెంట్ అథారిటీ (ఎన్‌డీఆర్ఆర్ఎంఏ) అధికారులు బుధవారం కోరారు. జలవనరు లు, వాతావరణ శాఖకు చెందిన వరద అంచనా విభాగం (ఎఫ్ఎఫ్‌డీ) ప్రకారం.. సెప్టెంబర్ 2న ఉదయం 6 గంటల సమయానికి సింధులి జిల్లాలోని సున్ కోషి నది, గోర్ఖాలోని బుధి గండకి నది, దడెల్ధురాలోని మహాకాళి నది నీటి మట్టాలు హెచ్చరిక స్థాయి కంటే ఎక్కువగా ఉన్నాయి. లామ్జుంగ్ జిల్లాలోని మార్స్యాంగ్డి నది నీటి మట్టం, భుకుండే బేసి పర్యవేక్షణ కేంద్రం వద్ద రాత్రి 11:15 గంటలకు ప్రమాద స్థాయిని దాటిందని ఆ విభాగం మంగళవారం తెలిపింది. కాఠ్మండుతో సహా దేశంలోని అనేక ప్రాంతాల్లో రుతుపవనాలు చురుకుగా ఉండటంతో నిరంతరం వర్షాలు కురుస్తున్నాయి.

### నేపాల్ ఒంటరికాదు: సోనూసూద్

ప్రముఖ నటుడు సోనూసూద్ నేపాల్ రాజధాని ఖాఠ్మండుకు వెళ్లి సహాయక చర్యల్లో పాల్గొంటున్నారు. కష్టకాలంలో నేపాల్ ఒంటరికా దని, బాధితులకు అండగా ఉంటానని ఎక్స్ వేదికగా ఆయన వెల్లడించాడు. చాలామంది పిల్లల తల్లిదండ్రులు వరదల్లో కనిపించకుండా పోయారని, పునరావాసకేంద్రాల్లో చూస్తుంటే మనసు ముక్కలైపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. 8 ఏళ్ల చిన్నారి తనను చూసి అంతా సర్దుకుంటుందని నవ్వుతూ చెబుతుంటే కళ్లు చెమ్మగిల్లా యన్నారు. మనం సురక్షిత ప్రాంతాల్లో ఉన్నందుకు అదృష్టవంతులమన్నారు. ఆపన్నహస్తం అందించాలని, చేతనైనంత విరాళాలను పంపాలని సోనూ సూద్ విజ్ఞప్తి చేశారు.

# తెగని పంచాయితీ.. తగ్గని సురేఖ!

- తాజా పరిణామాలు, సీఎం కుటుంబ సభ్యుల అవినీతి, భూకబ్జాలు తదితర అంశాలపై నివేదిక!
- మీనాక్షితోనూ భేటీ.. తనను మంత్రివర్గంలో కొనసాగించాలని వినతి
- సురేఖ మీడియాతో మాట్లాడిన తర్వాత ఖర్గేతో మళ్లీ రేవంత్ భేటీ
- రాహుల్‌తో చర్చించాక నిర్ణయం తీసుకుంటామన్న ఖర్గే

(మొదటి పేజీ తరువాయి)

ఇందిరాభవన్ వేదికగా బుధవారం రోజంతా నేతల వరుస భేటీలు జరిగాయి. రాష్ట్రంలో ఇటీవల చోటు చేసుకున్న రాజకీయ పరిణామాలు, ముఖ్యంగా సీనియర్ మంత్రి కొండా సురేఖ కుమార్తె కొండా సుస్మిత చేసిన వ్యాఖ్యలు, దీని పర్యవసానాలు వంటి అంశాలపై చర్చించేందుకు రాష్ట్ర నేతలను ఢిల్లీకి పిలిపించిన అధిష్టానం.. బుధవారం వారితో సమావేశాలు నిర్వహించింది. కొండా సురేఖ విషయమై మంగళవారం రాత్రే ముఖ్యమంత్రి అభిప్రాయం తీసుకున్న ఏఐసీసీ సంస్థాగత వ్యవహారాల ఇన్‌చార్జి కేసీ వేణుగోపాల్, బుధవారం తొలుత ఉదయం 11.30 గంటల సమయంలో పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్‌తో భేటీ అయ్యారు. వారిద్దరి అభిప్రాయాలు సేకరించారు. ఈ సందర్భంగా సుస్మిత, మంత్రి సురేఖల వ్యవహారాన్ని పీసీసీ అధ్యక్షుడు తప్పుపట్టినట్లు తెలిసింది. సుస్మిత వ్యాఖ్యలతో ప్రభుత్వం, పార్టీలో గందరగోళం నెలకొందని, అనేకమంది జిల్లా నేతలు, ఎమ్మెల్యేలు దీన్ని తప్పుపట్టినట్లుగా మహేశ్ వివరించినట్లు సమాచారం. కూతురు మాట్లాడిన విషయాలను సురేఖ తప్పుపట్టకపోగా, ఆ వ్యాఖ్యలతో తనకేం సంబంధం అన్న రీతిలో స్పందించడం సరైంది కాదని అన్నట్టు తెలిసింది. సురేఖపై క్రమశిక్షణా చర్యల విషయంలో హైకమాండ్ ఎలాంటి నిర్ణయం తీసుకున్నా సమ్మతమేనని చెప్పినట్టు సమాచారం.

అయితే పీసీసీ వైఖరికి భిన్నంగా మీనాక్షి స్పందించినట్లు తెలుస్తోంది. ఓ మంత్రి కుమార్తె మాట్లాడితే దానిపై హుటాహుటిన 20 మందికి పైగా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు స్పందించడం సరైందేనా? ఇది ఎవరి ఆదేశాల మేరకు జరిగిందన్న రీతిలో మీనాక్షి మాట్లాడినట్టు చెబుతున్నారు. పార్టీలోని ఇతర ఎమ్మెల్యేలు, నేతలు మాట్లాడితే స్పందించని ఎమ్మెల్యేలు.. సుస్మిత వ్యాఖ్యలపై అంతలా స్పందించడాన్ని చాలామంది సీనియర్లు తప్పుపట్టిన విషయాన్ని ఆమె ప్రస్తావించినట్లు సమాచారం.

కేసీ వేణుగోపాల్‌తో మీనాక్షి, మహేశ్‌ల భేటీ జరుగుతుండగానే.. కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో భేటీ ముగించుకుని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేరుగా ఇందిరాభవన్‌కు చేరుకుని వారితో జత కలిశారు. వీరి భేటీ కొనసాగుతుండగానే అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సైతం కార్యాలయానికి రావడంతో అంతా కలిసి ఆయనతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగానూ ముఖ్యమంత్రి, పీసీసీ అధ్యక్షుడు ఇద్దరూ సురేఖ అంశాన్ని తీవ్రంగా తప్పుపట్టడమే కాకుండా రాష్ట్ర నేతల అభిప్రాయాన్నీ వివరించారు. ఆమెను కేబినెట్ నుంచి తొలగించాలన్న అభిప్రాయాన్నే ఖర్గే వద్ద వెలిబుచ్చినట్లు తెలిసింది.

రాష్ట్ర కాంగ్రెస్‌లో జరుగుతున్న కుమ్ములాటలు, ప్రభుత్వంలో జరుగుతున్న పరిణామాలపై ఖర్గే తీవ్రస్థాయిలో అసంతృప్తి వ్యక్తం చేసినట్లు విశ్వసనీయంగా తెలుస్తోంది. అటు పార్టీలో, ఇటు ప్రభుత్వంలో జరుగుతున్న వరుస పరిణామాలు, కలహాలతో చెడ్డపేరు వస్తోందంటూ ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. ప్రభుత్వం, పార్టీలోని నేతలపై అనేక ఫిర్యాదులు అధిష్టానానికి అందుతున్నాయని, వీటిని రాష్ట్ర స్థాయిలోనే కట్టడి చేయకపోవడానికి గల కారణాలపై గట్టిగా నిలదీసినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. పార్టీ, ప్రభుత్వం మధ్య కొరవడిన సమన్వయం, నేతల మధ్య ఏర్పడ్డ అభిప్రాయ భేదాలను పరిష్కరించడంలో వైఫల్యమే దీనికి కారణమని ఆయన పేర్కొనట్లు సమాచారం. అయితే సురేఖ వ్యవహారంలో ఆమెను పిలిచి మాట్లాడతామని, ఆ తర్వాత తమ నిర్ణయాన్ని వెల్లడిస్తామని ఖర్గే స్పష్టం చేశారు. గంట పాటు చర్చల అనంతరం ముఖ్యమంత్రి ఏఐసీసీ కార్యాలయం వెనుక గేటు ద్వారా బయటకి వెళ్లిపోయారు. కొద్దిసేపటికి మీనాక్షి సైతం అక్కడి నుంచి నిష్క్రమించారు.

ముఖ్యమంత్రి, పీసీసీ అధ్యక్షుడు, మీనాక్షితో ఖర్గే, కేసీల భేటీ జరుగుతుండగానే మంత్రి కొండా సురేఖ సైతం ఇందిరాభవన్‌కు వచ్చారు. నేరుగా ఖర్గే కార్యాలయానికి వెళ్లిన ఆమె.. అక్కడ గంట సేపు నిరీక్షించారు. సీఎం, మీనాక్షి, కేసీలు వెళ్లిపోయాక ఖర్గేతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా తాజా పరిణామాలు, ముఖ్యమంత్రి కుటుంబ సభ్యుల అవినీతి, వారిపై వచ్చిన భూకబ్జా ఆరోపణలు, వివిధ సందర్భాల్లో పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, సీనియర్లు ప్రభుత్వానికి వ్యతిరేకంగా చేసిన వ్యాఖ్యలు, కేబినెట్‌లోని ఇతర మంత్రులపై వచ్చిన అవినీతి ఆరోపణలపై ఆయనకు ఒక నివేదిక అందించినట్లు తెలిసింది. అనంతరం సురేఖ మీడియాతో ముచ్చటించారు.

మీడియాతో సురేఖ ముచ్చటిస్తున్న సమయంలోనే రాష్ట్ర మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఇందిరాభవన్‌కు వచ్చారు. ఉత్తమ్‌ను చూసిన సురేఖ ఆయనతో కలిసి ఇందిరాభవన్‌కు తిరిగొచ్చి మీనాక్షి నటరాజన్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర పరిణామాలు, ప్రభుత్వ పెద్దలపై ఆరోపణలు, ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలకు సంబంధించిన నివేదికను ఆమెకు అందజేశారు. తనను మంత్రివర్గంలో కొనసాగించాలని, తన కూతురు మాట్లాడిన దానికి తనను బాధ్యురాలిని చేయరాదని కోరారు. అనంతరం బయటకు వచ్చి విలేకరులతో మాట్లాడారు. సురేఖ విలేకరులతో మాట్లాడిన తర్వాత.. సీఎం రేవంత్ మరోసారి ఖర్గేను కలిసారు. సురేఖ విలేకరులతో మాట్లాడుతూ చేసిన ఆరోపణలపై ఫిర్యాదు చేసినట్లు తెలిసింది.

# కేసీఆర్ రాజీనామా చేస్తే తట్టుకొనే దమ్ముందా?

(మొదటి పేజీ తరువాయి)




కేసీఆర్ కచ్చితంగా తిరిగి ముఖ్యమంత్రిగా అసెంబ్లీకి వస్తారన్నారు. కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనపై పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు, ఇతర నేతలతో కలిసి తెలంగాణ భవన్‌లో బుధవారం కేటీఆర్ 23 పేజీల చార్జిషీట్‌ను విడుదల చేశారు. అనంతరం ఆయన పార్టీ నేతలతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రేవంత్‌రెడ్డిపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. అలాగే ప్రభుత్వ పాలనా వైఫల్యాలను ఎండగట్టారు.

ప్రజాపాలన పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల్లో ప్రజలకు నరకం చూపించిందని కేటీఆర్ ఆరోపించారు. ఇది ప్రజాపాలన కాదని.. వెయ్యి రోజుల శని పాలన, ప్రజాపీడన అని విమర్శించారు. ఆర్థిక, సామాజిక విధ్వంసం తప్ప ఈ ప్రభుత్వం సాధించిందేమీ లేదన్నారు. కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోను ఈ శతాబ్దంలోనే అతిపెద్ద మోసంగా అభివర్ణించారు. రాష్ట్రంలో అచ్చ కాంగ్రెస్ లేదా పచ్చ కాంగ్రెస్ పాలన కనిపించడం లేదని.. లుచ్చా కాంగ్రెస్ పాలన నడుస్తోందని దుయ్యబట్టారు.

ఎంగిలి విస్తరాకుల వద్ద కుక్కలు కొట్టుకున్నట్టుగా రాష్ట్ర సంపద కోసం సీఎం, మంత్రులు కొట్లాడుకుంటున్నారని కేటీఆర్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. 'అసమర్థత ప్రో మ్యాక్స్, అవినీతి అల్ట్రా మ్యాక్స్, అరాచకం ఐమ్యాక్స్ స్థాయిలో కాంగ్రెస్ పాలన సాగుతోంది. చంద్రబాబుకు చెంచాగిరీ చేస్తూ తెలంగాణకు దక్కాల్సిన కృష్ణా, గోదావరి జలాలను గురుదక్షిణగా అప్పగించే ప్రయత్నం జరుగుతోంది. తెలంగాణ ప్రాజెక్టుల విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరి రాష్ట్రానికి నష్టం చేసేలా ఉంది. ఎస్‌ఎల్‌బీసీ కూలిపోయినా, చెక్ డ్యామ్‌లు దెబ్బతిన్నా కేంద్ర సంస్థలు, బీజేపీ నేతలు నోరు మెదపడం లేదు. కృష్ణా, గోదావరి జలాల విషయంలో తెలంగాణ ప్రయోజనాలను కాపాడటంలో ప్రభుత్వం విఫలమైంది. రూ. 50 వేల కోట్లతో రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి పూర్తిస్థాయిలో అమలు చేయలేదు. యూరియా అడిగిన రైతులపై లాఠీచార్జి చేయడం, నీళ్లు అడిగితే తీవ్ర వ్యాఖ్యలు చేయడం ప్రభుత్వ రైతు వ్యతిరేక వైఖరికి నిదర్శనం. కాళేశ్వరం ప్రాజెక్టుపై కక్ష సాధింపు ధోరణితో వ్యవహరిస్తోంది. రైతు సంక్షేమానికి సంబంధించిన హామీలను ప్రభుత్వం గాలికి వదిలేసింది. రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగం కుప్పకూలడంతో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు'అని కేటీఆర్ విమర్శించారు. 'హైదరాబాద్‌లో పట్టపగలే హత్యలు, దోపిడీలు, అత్యాచారాలు, సైబర్ నేరాలు జరుగుతున్నాయి. మంత్రుల కుమారులు దౌర్జన్యాలకు పాల్పడినా, ఇతర పార్టీల ఎంపీల కుమారులు ప్రమాదాలకు కారణమైనా కేసులు నమోదు చేయడంలో పోలీసులు వివక్ష చూపుతున్నారు. బొల్లారం మిలిటరీ స్థావరంపైనే దాడి జరగడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం. స్కిల్స్ యూనివర్సిటీ పేరుతో పాలిటెక్నిక్ విద్యను అనుసంధానం చేస్తూ తీసుకుంటున్న నిర్ణయాలపై అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీస్తాం'అని కేటీఆర్ స్పష్టం చేశారు. కేసీఆర్ ఎంతో కష్టపడి నిర్మించిన తెలంగాణను రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కుప్పకూల్చుతోందని బీఆర్ఎస్ శాసనసభాపక్ష ఉపనేత హరీశ్‌రావు ఆరోపించారు. 'కట్టిన ఇల్లు, పెట్టిన పొయ్యిలా కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పగిస్తే.. రేవంత్‌రెడ్డి సర్కారు వ్యవస్థలన్నింటినీ కుప్పకూల్చింది. తాగునీరు, సాగునీరు, విద్యుత్, వ్యవసాయం, విద్య, వైద్యం, శాంతిభద్రతల వంటి రంగాల్లో గతంలో తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలిచింది. కేసీఆర్ హయాంలో రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ అందితే ఇప్పుడు కరెంట్ కోసం రైతులు ఇబ్బందులు పడుతున్నారు. దేశంలోనే అగ్రగామిగా నిలిచిన వైద్య రంగం నేడు ప్రభుత్వ ఆసుపత్రుల్లో కనీస మందులు కూడా దొరకని స్థితికి చేరింది. ఆరు గ్యారంటీలను వంద రోజుల్లో అమలు చేస్తామని బాండు పేపర్లపై హామీలు ఇచ్చిన కాంగ్రెస్.. వెయ్యి రోజులు పూర్తయినా వాటిని అమలు చేయలేదు. ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగ ట్టేందుకే చార్జిషీట్ విడుదల చేశాం. ప్రభుత్వం హామీలు అమలు చేయాలని ఒత్తిడి పెంచేందుకు బీఆర్ఎస్ ప్రకటిం చిన పోరాటాన్ని ప్రజల పోరాటాన్ని కొనసాగిస్తాం'అని హరీశ్‌రావు ప్రకటించారు.

# ప్రభుత్వ హామీల విఫలంపై బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా

(మొదటి పేజీ తరువాయి)

సందర్భంగా కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలనలో రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతుందని పేర్కొన్నారు. 420 హామీలు, ఆరు గ్యారంటీల పథకంలో ఫ్రీ బస్సు తప్ప మిగతా పథకాలు చేయూత పింఛన్ల పెంపు, 500 కే గ్యాస్ సిలిండర్, మహిళలకు నెలకు 2500, కళ్యాణ లక్ష్మి లో తులం బంగారం, రైతు బీమా, రైతు బంధు, పంట రుణమాఫీ, ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్, తదితర హామీలు అన్నిటిని ప్రభుత్వం అటకెక్కించిందని వాపోయారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఎప్పటికప్పుడు సమర బేరి మోగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ మాజీ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి, వెల్గటూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్ పర్సన్ లు గుండాటి గోపిక -జితేందర్ రెడ్డి, పత్తిపాక వెంకటేష్, ధర్మపురి మున్సిపల్ మాజీ చైర్మన్ సంగి సత్తెమ్మ, నాయకులు ముత్యాల బలరాం రెడ్డి, పూస్కురి జితేందర్ రావు, మారం జలంధర్ రెడ్డి, అయ్యోరి రాజేష్, సింహాచలం జగన్, చిలువేరి శ్యాంసుందర్, చల్లూరి రాంచంద్రంగౌడ్, గోస్కుల జలంధర్, లోక మల్లారెడ్డి, కాంపెల్లి హనుమాండ్లు,దండవేని గంగమల్లు యాదవ్, జూపాక కుమార్, మూగల సత్యం, గాజుల మల్లేశం, గుర్రం మోహన్ రెడ్డి, రాచూరి శ్రీధర్, మారం జగన్మోహన్ రెడ్డి, మేరుగు జానీ, గాలిపెల్లి సత్తయ్య, చిందం తిరుపతి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 'అయోధ్య' ట్రస్ట్ తొలి సీఈవోగా జితేంద్ర మిశ్రా

(మొదటి పేజీ తరువాయి)

జాబితాలో మిశ్రా పేరు ఖరారైంది. ఆలయ విరాళాల దుర్విని యోగం ఆరోపణల నేపథ్యంలో ఈ నియామకం జరిగింది. రిటైర్డ్ జస్టిస్ ప్రమోద్ కోహ్లీ నేతృత్వంలోని ఈ సెర్చ్ కమిటీలో రిటైర్డ్ లెఫ్టినెంట్ జనరల్ విష్ణుకాంత్ చతుర్వేది, మాజీ శాస్త్రవేత్త సురేష్ హవారే సభ్యులుగా ఉన్నారు. ఈ కమిటీ తన తుది నివేదికను మంగళవారం ట్రస్ట్ కోశాధికారి గోవింద్ దేవ్ గిరికి సమర్పించింది. అభ్యర్థుల నాయకత్వ లక్షణాలు, నిర్వహణ నైపుణ్యం, నిజాయితీ, దూరదృష్టిని అంచనా వేసిన తర్వాత 'అత్యంత అర్హత కలిగిన ముగ్గురు నిపుణులను' సిఫార్సు చేసినట్లు కమిటీ కార్యదర్శి సమీర్ పాండా తెలిపారు. విరాళాల చోరీ వ్యవహారం వెలుగులోకి వచ్చిన తర్వాత ట్రస్ట్ సమావేశం కావడం ఇది మూడవసారి. సీఈఓ ఎంపిక ప్రక్రియలో కృత్రిమ మేధస్సు(ఏఐ) సహాయంతో కూడిన పరిశీలనతో పాటు మాన్యువల్ (ప్రత్యక్ష) అంచనా కూడా జరిగిందని ట్రస్ట్ అధికారులు తెలిపారు. వచ్చిన 5,585 దరఖాస్తులలో, 3,577 మంది అభ్యర్థులు 600 మార్కుల విధానం ఆధారంగా మూల్యాం కనం కోసం వివరాలను సమర్పించారు. తదుపరి దశలో, 470 లేదా అంతకంటే ఎక్కువ మార్కులు సాధించిన 108 మంది అభ్యర్థులను వర్చువల్ ఇంటరాక్షన్ల కోసం ఎంపిక చేశారు.

ఆ తర్వాత ఆగస్టు 11 మరియు 12 తేదీలలో అయోధ్యలో 16 మంది అభ్యర్థులను ప్రత్యక్షంగా ఇంటర్వ్యూ చేశారు. ఉత్తరప్రదేశ్‌లోని డియోరియా జిల్లాకు చెందిన మిశ్రాకు 'ఆపరేషన్ సింధూర్'లో ఆయన పోషించిన పాత్రకు 'సర్వోత్తమ యుద్ధ సేవా పతకం' లభించింది. తన సుదీర్ఘ సైనిక సేవా కాలంలో ఆయనకు 'అతి విశిష్ట సేవా పతకం' 'విశిష్ట సేవా పతకం' కూడా లభించాయని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 1986 డిసెంబర్ 6న భారత వైమానిక దళంలో ఫైటర్ పైలట్‌గా నియమితులైన మిశ్రా, 2026 ఏప్రిల్ 30న పదవీ విరమణ చేసే ముందు 39 సంవత్సరాలకు పైగా సేవలందించారు.

# మళ్లీ భగ్గుమన్న పశ్చిమాసియా

## బహ్రెయిన్, జోర్డాన్, కువైట్, ఖతార్‌లోని అమెరికా స్థావరాలపై దాడులు

దుబాయ్/టెహ్రాన్

పెళ్లి జరుగుతున్న ఇంటిలో నాలుగేళ్ల చిన్నారి సహా కనీసం నలుగురు మరణించారని, పదుల సంఖ్యలో జనం గాయపడ్డారని స్థానిక అధికారులు వెల్లడించారు. అమెరికా దాడుల్లో మొత్తం 12 మంది మృతిచెందారని పేర్కొన్నారు. మరో 68 మంది గాయపడ్డారని ఇరాన్ మీడియా తెలియజేసింది. అమెరికా సైన్యం ప్రధానంగా ఇరాన్ దక్షిణ తీరాన్ని టార్గెట్ చేసింది. అమెరికా దుశ్చర్య పట్ల ఇరాన్ తీవ్రంగా స్పందించింది. వెంటనే ప్రతీకార చర్యలకు దిగింది. పశ్చిమాసియాలో అమెరికా సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకొని మంగళవారం రాత్రి క్షిపణులు, డ్రోన్లతో విరుచుకుపడింది. అమెరికా, ఇరాన్ మధ్య ఈ స్థాయిలో ఉద్రిక్తతలు పెరగడం జూలై తర్వాత ఇదే మొదటిసారి కావడం గమనార్హం.

### అమెరికా జవాన్లను తరిమికొడతాం

ఇరాన్ గగనతల రక్షణ వ్యవస్థలు, రాడార్ వ్యవస్థలు, మారిటైమ్ మౌలిక సదుపాయాలు, కమ్యూనికేషన్ కేంద్రాలపై దాడులు చేశామని అమెరికా సైన్యం ప్రకటించింది. హార్మూజ్ జలసంధి సమీపంలోనూ అమెరికా దాడులకు పాల్పడినట్లు ఇరాన్ ఆరోపించింది. అమెరికాకు బుద్ధి చెప్పడానికి బహ్రెయిన్, జోర్డాన్, కువైట్, ఖతార్, ఇరాక్‌లోని అమెరికా స్థావరాలపై ప్రతి దాడులు చేశామని పేర్కొంది. పశ్చిమాసియా నుంచి అమెరికా సైనికులను తరిమికొట్టడమే తమ ధ్యేయమని తేల్చిచెప్పారు. పరాయి దేశం సైనిక స్థావరాలు ఇక్కడ ఉండడానికి వీల్లేదని స్పష్టంచేసింది.

ఈ ప్రాంతంలో అమెరికాకు ఆశ్రయం ఇచ్చే దేశాలు ఇకనైనా పద్ధతి మార్చుకోవాలని, లేకపోతే తీవ్ర పరిణామాలు తప్పవని హెచ్చరించింది. జోర్డాన్‌తోపాటు ఉత్తర ఇరాక్‌లో తమ దాడుల్లో పలువురు అమెరికా జవాన్లు మరణించారని ఇరాన్ మిలటరీ కమాండ్ ప్రకటించింది. అయితే, దీన్ని అమెరికా సైన్యం ఖండించింది. తమకు ఎలాంటి ప్రాణనష్టం వాటిల్లలేదని పేర్కొంది. ఇరాన్ డ్రోన్లను మధ్యలోనే కూల్చివేశామని బహ్రెయిన్‌లోని అమెరికా నావికాదళం వెల్లడించింది. హార్మూజ్ జలసంధిలో వాణిజ్య నౌకలపై, ఆ ప్రాంతంలోని అమెరికా సైనికులపై దాడి చేయడానికి ఇరాన్ ప్రయత్నించిన నేపథ్యంలోనే తాము రంగంలోకి దిగాల్సి వచ్చిందని అమెరికా సెంట్రల్ కమాండ్ స్పష్టంచేసింది.

### ఇరాన్‌కు ట్రంప్ హెచ్చరిక

ఇరాన్ గనక ప్రతీకార చర్యకు దిగితే తమ ప్రతిస్పందన భీకర స్థాయిలో ఉంటుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సోషల్ మీడియా పోస్ట్ ద్వారా హెచ్చరించారు. "ఇరాన్ మరింత తీవ్రంగా, భారీ స్థాయిలో మళ్లీ దాడి జరుగుతుంది. కానీ, అది అన్నింటికంటే పెద్ద దాడి మాత్రం కాదు. అసలైన అతిపెద్ద దాడి ఇంకా జరగాల్సి ఉంది"అని పేర్కొన్నారు. పశ్చిమాసియా మళ్లీ అగ్నిగుండంగా మారుతుండడంతో అమెరికా ప్రభుత్వం అప్రమత్తమైంది. పశ్చిమాసియా ప్రాంతం అంతటా వర్తించే ప్రయాణ హెచ్చరికను పునరుద్ధరించింది. అక్కడ పరిస్థితులు సంక్లిష్టంగా ఉన్నాయని, ఊహించని పరిణామాలు ఎదురయ్యే అవకాశం ఉందని తెలియజేసింది. పశ్చిమాసియాలో అమెరికన్లు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించింది.

# వెయ్యి రోజుల్లో కాంగ్రెస్ చీటింగ్

(మొదటి పేజీ తరువాయి)

ఒక్కరినీ ప్రభుత్వం మోసం చేసిందని ఆయన ఆరోపించారు. సమస్యల పరిష్కారం కోసం ఉద్యోగులు రోడ్డెక్కాల్సిన పరిస్థితి తెచ్చారని, ఆరు డీఏలు, పీఆర్సీ, ఈహెచ్ఎస్ చెల్లింపుల్లో కాలయాపన చేస్తూ మోసం చేస్తున్నారని దుయ్యబట్టారు. మహిళలకు నెలకు రూ.2,500, వృద్ధులకు రూ.4,000 పెన్షన్, రైతులకు ఎకరానికి రూ.15 వేల సాయం, ఏటా 2 లక్షల ఉద్యోగాలు, రూ.4,000 నిరుద్యోగ భృతి హామీలను గాలికొదిలేశారని ధ్వజమెత్తారు. బీసీలకు ఏటా రూ.20 వేల కోట్లు ఇస్తామన్న హామీని నీరుగార్చారని, కుల గణన పేరుతో ముస్లింలను బీసీల్లో చేర్చి అసలైన బీసీలకు అన్యాయం చేశారని విమర్శించారు.

# పేదల పాలిట దేవుడు వై ఎస్ ఆర్...

### ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్...

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) సెప్టెంబర్ 2.**



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా బుధవారం జగిత్యాల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో ఆయన చిత్రపటానికి పూల మాల సమర్పించి నివాళులు అర్పించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ , జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాజంగి నందయ్య . ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ మాట్లాడుతూ వై ఎస్ చేపట్టిన ఆరోగ్యశ్రీ, రైతులకు ఉచిత కరెంట్, ఫీజ్ రీయింబర్స్మెంట్ ఇలా అనేక పథకాలు ప్రజల్లలో చిరస్తాయిలో ప్రజలు గుండెల్లో నిలిచాయని అన్నారు. పాదయాత్ర లో పల్లెలను పరిశీలించి రైతులతో మాట్లాడి అధికారం లోకి వచ్చాక రైతు పక్షపాతి పథకాలు ప్రవేశ పెట్టారు. సాగు నీటి అంశాల విషయంలో వైఎస్ ఆర్ ఆశయాలకు అనుగుణంగా స్థానిక జగిత్యాల నాయకులు పనిచేయలేక పోయారు. జగిత్యాలలో ఇందిరమ్మ కాలనీని మంజూరు చేసింది వై ఎస్ ఆర్ అని కొనియాడారు, దీనికి మౌలిక సదుపాయాలు ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత రెడ్డి గారి ద్వారా పూర్తి చేస్తున్నాను అని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తెలిపారు. జగిత్యాల లో అర్బన్ హౌసింగ్ కాలనీ లో వైఎస్ గారు 2008లో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తే అక్కడ కరెంట్ కనెక్షన్ తీసుకున్నది 2009 వరకు ఒకరు మాత్రమే 2014వరకు పదుల సంఖ్య లో మాత్రమే 2020వరకు 170మంది 2024లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మౌలిక సదుపాయాలు కు 36కోట్లు మంజూరు తో ప్రజల్లో ఆశ చిగురించి 2026 లో 3500మంది విద్యుత్ కనెక్షన్ తీసుకున్నారు అని ఇందిరమ్మ కాలనీ వాసులకు రేవంత్ సర్కార్ పూర్తి భరోసా కల్పిస్తుంది అని ఎమ్మెల్యే అన్నారు. త్వరలో దాదాపు అన్ని మౌలిక సదుపాయాలు పూర్తి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ గిరి నాగభూషణం పిసిసి సెక్రెటరీ బండ శంకర్, చైర్మెన్ గడ్డం నారాయణ రెడ్డి, పిసిసి సేవాదళ్ సెక్రెటరీ ముఖేష్ కన్నా,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బీరం రాజేష్,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కొత్త. మోహన్, భార్గవ్,సేవాదళ్ పట్టణ అధ్యక్షులు ద్యావన్ పల్లి. రాజేందర్,డీసీసీ ఉపాధ్యక్షులు జెల్ల. రవి, రేపల్లె. హరి కృష్ణ,డీసీసీ కార్యదర్శి పులి. నర్సయ్య, కూసరి. అనిల్, లైశెట్టి. చంద్ర మౌళి, కోలా శ్రీనివాస్,బాల ముకుందం, రెడ్డి సంఘము జిల్లా అధ్యక్షులు కోప్పెర. వెంకట్ రెడ్డి, సురేష్, సతీష్,విజయ్ తదితరులు పాల్గొన్నారు



## మాదారం 3 ఇన్క్లైన్‌లో పోలీసుల విస్తృత కార్డన్ సెర్చ్

- యువత చెడు మార్గాలకు దూరంగా ఉండాలి.. ఉచిత పోలీస్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి మాదారం ఎస్ఐ సౌజన్య

**(రాంపెల్లి చంద్రశేఖర్ ప్రజాతీర్పు తాండూర్ మండలం రిపోర్టర్) సెప్టెంబర్ 2**

మాదారం 3 ఇన్క్లైన్ గ్రామపంచాయతీ పరిధిలో పోలీసులు బుధవారం విస్తృతంగా కార్డన్ సెర్చ్ నిర్వహించారు. పరిసర ప్రాంతాల్లో విస్తృత తనిఖీలు చేపట్టి అనుమానాస్పద వ్యక్తులు, వాహనాల వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీసులు స్థానికులను అప్రమత్తం చేస్తూ అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. అనంతరం మాదారం ఎస్ఐ సౌజన్య మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలు, అసాంఘిక కార్యకలాపాలకు ఆకర్షితులు కాకుండా విద్య, ఉపాధి, క్రీడలు తదితర సానుకూల రంగాలపై దృష్టి సారించాలని సూచించారు. క్రమశిక్షణతో లక్ష్యసాధన దిశగా ముందుకు సాగితే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని తెలిపారు. మంచిర్యాల జిల్లాలో పోలీస్ ఉద్యోగాల కోసం ఆసక్తి, అర్హత ఉన్న అభ్యర్థులకు ఉచిత పోలీస్ శిక్షణతో పాటు భోజనం, వసతి సౌకర్యం కల్పిస్తున్నట్లు ఎస్ఐ సౌజన్య తెలిపారు. పోలీస్ ఉద్యోగాల్లో చేరాలనే లక్ష్యం ఉన్న యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని శిక్షణ పొందాలని సూచించారు. యువతకు సరైన మార్గనిర్దేశం చేయడం, వారిని చెడు మార్గాల వైపు వెళ్లకుండా చూడటంతో పాటు సమాజంలో శాంతిభద్రతలను పరిరక్షించడమే పోలీసుల ప్రధాన లక్ష్యమని ఎస్ఐ సౌజన్య పేర్కొన్నారు.

## 283వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా మహ్మద్ అజార్

**గిరి నగర్, సెప్టెంబర్ 2: ప్రజా తీర్పు**



283వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా గిరి నగర్‌కు చెందిన మహ్మద్ అజార్ నియమితులయ్యారు. ఈ పదవిని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కోలన్ హనుమంత్ రెడ్డి స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా మహ్మద్ అజార్ మాట్లాడుతూ తనపై నమ్మకం, విశ్వాసం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన కోలన్ హనుమంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పార్టీ అప్పగించిన బాధ్యతకు కట్టుబడి పనిచేస్తూ, మైనారిటీ వర్గాల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ, ప్రజలకు అందుబాటులో ఉంటానని మహ్మద్ అజార్ తెలిపారు.



## విద్యార్థులకు నేత్ర పరీక్షలు

- జిల్లా ఉపవైద్యాధికారి ముస్కు జైపాల్ రెడ్డి

**కోరుట్ల, సెప్టెంబర్02 (ప్రజాతీర్పు)**

కోరుట్ల: జాతీయ నేత్రదాన పక్షోత్సవాలను పురస్కరించుకుని కోరుట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నేత్ర పరీక్షలు నిర్వహించారు. జిల్లా ఉప వైద్యాధికారి ముస్కు జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థుల కంటి చూపును పరీక్షించి, నేత్ర ఆరోగ్యంపై పలు సూచనలు అందించారు.విద్యార్థులు చిన్న వయసు నుంచే కంటి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని వైద్యాధికారి సూచించారు. సెల్‌ఫోన్‌లు, కంప్యూటర్లు, టీవీలను అధికంగా వినియోగించడం వల్ల కళ్లపై పడే ప్రభావాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. కళ్లలో ఏవైనా సమస్యలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు.అదేవిధంగా నేత్రదానం ద్వారా చూపును కోల్పోయిన వారికి వెలుగును ప్రసాదించవచ్చని, నేత్రదానం పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని జైపాల్ రెడ్డి పేర్కొన్నారు. నేత్రదానం అనేది మరణానంతరం కూడా మరొకరి జీవితంలో వెలుగులు నింపే మహోన్నత దానమని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది, విద్యార్థులు పాల్గొని నేత్ర ఆరోగ్యం, నేత్రదానం ప్రాముఖ్యతపై అవగాహన పొందారు.



## మున్సిపల్ సిబ్బంది ధర్నాకు ఎమ్మెల్యే సంజయ్ సంఘీభావం

**కోరుట్ల సెప్టెంబర్ 2 ప్రజాతీర్పు**

జీవో నంబర్ 1181ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కోరుట్ల మున్సిపల్ కార్యాలయం వద్ద సిబ్బంది చేపట్టిన ధర్నాకు కోరుట్ల ఎమ్మెల్యే డా. సంజయ్ సంఘీభావం తెలిపారు.ధర్నా చేస్తున్న మున్సిపల్ ఉద్యోగులు, సిబ్బందిని ఎమ్మెల్యే కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.మున్సిపల్ సిబ్బందికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని, వారి న్యాయమైన పోరాటానికి సంపూర్ణ మద్దతు ఉంటుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా సిబ్బంది ఎమ్మెల్యే సంజయ్‌కు కృతజ్ఞతలు తెలిపారు



## పంటల పరిశీలన.. రైతులకు పరిష్కార సూచనలు

### కిష్టంపేట, రేపల్లెవాడలో కేవీకే బెల్లంపల్లి బృందం పర్యటన

**(రాంపెల్లి చంద్రశేఖర్, ప్రజాతీర్పు తాండూర్ మండలం రిపోర్టర్) సెప్టెంబర్ 2**

తాండూర్ మండలంలోని కిష్టంపేట, రేపల్లెవాడ గ్రామాల్లో కేవీకే బెల్లంపల్లి శాస్త్రవేత్తల బృందం బుధవారం క్షేత్ర సందర్శన నిర్వహించింది. ఈ సందర్భంగా పత్తి, వరి పంటలను పరిశీలించిన శాస్త్రవేత్తలు, పంటల సాగులో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సమగ్ర యాజమాన్య పద్ధతులపై పలు సూచనలు చేశారు. పత్తి పంటలో కలుపు సమస్యను పరిశీలించిన శాస్త్రవేత్తలు.. కలుపు నివారణకు క్విజాలోఫాప్ ఇథైల్, పైరిథియోబాక్ సోడియం వంటి కలుపు నివారణ మందులను ఎకరాకు 250 మి.లీ. చొప్పున వినియోగించాలని సూచించారు. మందుల వినియోగంలో పంట దశ, కలుపు రకం, లేబుల్‌పై సూచించిన మోతాదులను తప్పనిసరిగా పాటించాలని రైతులకు సూచించారు. అనంతరం వరి పొలాలను సందర్శించిన శాస్త్రవేత్తలు సమస్యాత్మక నేలల్లో పంట పరిస్థితిని పరిశీలించారు. ఇలాంటి నేలల్లో పొలాల్లో నీటిని ఎక్కువ కాలం నిల్వ ఉంచకుండా, పంట అవసరాన్ని బట్టి నీటిని బయటకు తీసి, తిరిగి నీటిని అందించే విధానాన్ని పాటించాలని సూచించారు. అలాగే 19:19:19 లేదా మల్టీ-ఖ వంటి నీటిలో కరిగే ఎరువులను ఆకులపై పిచికారీ చేయడం ద్వారా పంట ఎదుగుదలకు అవసరమైన పోషకాలను అందించవచ్చని వివరించారు. సమస్యాత్మక నేలల్లో భూసారాన్ని మెరుగుపరిచేందుకు తదుపరి పంటకు ముందు పచ్చిరొట్ట ఎరువుల పంటలను సాగు చేసి, వాటిని నేలలో కలియదున్నడం ద్వారా నేలలో సేంద్రియ పదార్థాన్ని పెంచుకోవాలని సూచించారు. కేవీకే శాస్త్రవేత్తలు అందిస్తున్న సాంకేతిక సూచనలను రైతులు సద్వినియోగం చేసుకొని పంటల దిగుబడులను పెంచుకోవాలని కోరారు. ఈ క్షేత్ర సందర్శనలో డా. మధు, డా. ఎన్. మహేష్, శ్రీమతి పి. సాధ్వి, తాండూర్ మండల వ్యవసాయ అధికారి సుష్మ, వ్యవసాయ విస్తరణ అధికారి వెంకటేష్తో పాటు ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.



## వెంకట్రావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన డిఎంహెచ్వో

**(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) సెప్టెంబర్ 2**

మంచిర్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్ వెంకట్రావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇటిక్యాల ఉపకేంద్రమును ఆకస్మికంగా సందర్శించి తగు సూచనలు ఆదేశాలు ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా ఇటిక్యాల సబ్ సెంటర్లు మిడిల్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ మౌనిక ఆరోగ్య కార్యకర్త విజయ దర్శినితో ఉపకేంద్రంలో అందిస్తున్న వైద్య సేవలను పరీక్షించడం జరిగినది ఈరోజు వ్యాక్సినేషన్ కార్యక్రమంలో భాగంగా గర్భవతులకు పిల్లలకు వ్యాక్సినేషన్ వివరములను తెలుసుకొని అదేవిధంగా ప్రతి వ్యాక్సినేషన్ కార్యక్రమమునకు ముందు పిల్లల వివరములను గర్భవతుల వివరాలు దగ్గర ఉంచుకోవాలని ఆశా కార్యకర్తలు ఇంటికి వెళ్లి వారికి తినిపించి వ్యాక్సినేషన్ చేయాలని ఆదేశించినారు అదే విధంగా జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు అన్ని కూడా 100% పూర్తి చేయాలని రోజువారి వివరములను వాక్సినేషన్ వివరములు నమోదు చేయాలని ఆదేశించినారు ముఖ్యంగా ఆరోగ్య కార్యకర్తలు యూవిన్ పోర్టల్ లో వివరములు నమోదు చేయకుంటే వాక్సినేషన్ వివరములు రిజిస్టర్ కావని కావున నమోదు చేయాలని ఆదేశించినాడు అదేవిధంగా క్షయ వ్యాధి నియంత్రణ లో భాగంగా వ్యాధిగ్రస్తులను గుర్తించడం పరీక్షలు చేయడము మందులు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించినారు 14 సంవత్సరం నిండిన ఆడపిల్లలందరికీ హెచ్పీవీ వ్యాక్సినేషన్ ఇప్పించి క్యాన్సర్ నుండి విముక్తి చేయాలని కోరినారు అవగాహన కార్యక్రమాలు చేపట్టుతూ తల్లిదండ్రులకు అవగాహన కలిగించాలి ఉపకేంద్రంలో సిబ్బంది అందుబాటులో ఉంటూ సమయపాలన పాటించాలని లేనిపక్షంలో చర్యలు చేపట్టబడును అదేవిధంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను వెంకట్రావుపేట్ ను సందర్శించి వైద్యాధికారి డాక్టర్ సమత మరియు వైద్య సిబ్బంది నర్సింగ్ అధికారులు ఆరోగ్య కార్యకర్తలు సుప్రవేజర్లతో సమీక్ష చేసి ఆరోగ్య కార్యక్రమాలన్నీ నమోదు చేయాలని ఆదేశించినారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందిస్తున్న వైద్య సేవల పైన సంతృప్తి వ్యక్తం చేసినారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ల్యాబ్ను మందుల నిల్వలకు గదిని ఓపి ఇన్ పేషంట్ రూములను తనిఖీ చేసి శుభ్రత పాటించాలని ఆదేశించినారు ముఖ్యంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వనమోత్సవాన్ని పాటిస్తూ చెట్లు నాటాలని కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా మాస్ మీడియా అధికారి వెంకటేశ్వర్,సిహెచ్ఓలు నామదేవ్,హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీ అల్లాడి శ్రీనివాస్,వైద్య సిబ్బంది పాల్గొన్నారు ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్య సేవలు అందిస్తూ ప్రజలు స్థానిక ప్రజాప్రతినిధులు గ్రామపంచాయతీ మున్సిపల్ ఐసిడిఎస్ విద్యాశాఖ సమన్వయంతో ఆరోగ్య సేవలను అందించాలని ఆదేశించినారు

# ఐటీ టవర్ షోకేస్‌గా కాదు.. ఉద్యోగాల హబ్‌గా మార్చాలి!

- ఖాళీ స్థలాలను వెంటనే వినియోగంలోకి తెచ్చి స్థానిక యువతకు ఉద్యోగాలు కల్పించాలి
- DYFI జిల్లా ప్రధాన కార్యదర్శి నరేష్ పటేల్

**కరీంనగర్, సెప్టెంబర్ 2 ఇమ్రాన్ జోహ్రా (ప్రజా తీర్పు)**




కోట్లాది రూపాయల ప్రజాధనంతో నిర్మించిన కరీంనగర్ ఐటీ టవర్‌ను కేవలం షోకేస్‌గా పరిమితం చేయకుండా, స్థానిక నిరుద్యోగ యువతకు పెద్దఎత్తున ఉద్యోగాలు కల్పించే ఎంప్లాయ్‌మెంట్ హబ్‌గా అభివృద్ధి చేయాలని డిమాండ్ చేస్తూ భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (ఙఖీ×) కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఇండస్ట్రియల్ జోనల్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఙఖీ× జిల్లా ప్రధాన కార్యదర్శి నరేష్ పటేల్ మాట్లాడుతూ.. జిల్లాలో వేలాది మంది విద్యావంతులైన యువత ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్నారని, స్థానికంగా తగిన ఉపాధి అవకాశాలు లేక హైదరాబాద్, బెంగళూరు వంటి నగరాలకు వలస వెళ్లాల్సిన పరిస్థితి నెలకొందన్నారు.ప్రజాధనంతో నిర్మించిన ఐటీ టవర్‌లో ఖాళీగా ఉన్న స్థలాలు, అందుబాటులో ఉన్న మౌలిక వసతులను పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురాకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. వెంటనే ఖాళీ స్థలాలను వినియోగంలోకి తీసుకురావడంతో పాటు ఐటీ సంస్థలు, సాఫ్ట్‌వేర్ కంపెనీలు, బీపీఓలు, స్టార్టప్‌లను ఆకర్షించి ఉద్యోగ అవకాశాలను పెంచాలని డిమాండ్ చేశారు.స్థానిక యువతకు అవసరమైన నైపుణ్యాల కోసం స్కిల్ డెవలప్‌మెంట్, ఉద్యోగ శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేయాలని, శిక్షణ పొందిన యువతకు ఉద్యోగాలు కల్పించేలా ప్రత్యేక ప్లేస్‌మెంట్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని కోరారు. ఐటీ సంస్థలు, విద్యాసంస్థలు, ప్రభుత్వ శాఖల సమన్వయంతో క్రమం తప్పకుండా జాబ్ మేళాలు, క్యాంపస్ రిక్రూట్‌మెంట్లు నిర్వహించాలని అన్నారు. "ఐటీ టవర్‌ను నిర్మించడం మాత్రమే అభివృద్ధి కాదు.. ఆ టవర్ ద్వారా స్థానిక యువతకు ఉద్యోగాలు కల్పించినప్పుడే అసలు అభివృద్ధి. ఐటీ టవర్ వెలుగులు భవనానికే పరిమితం కాకుండా నిరుద్యోగ యువత జీవితాల్లో వెలుగులు నింపాలి" అని నరేష్ పటేల్ అన్నారు.కరీంనగర్‌ను కేవలం ఐటీ టవర్ ఉన్న నగరంగా కాకుండా పూర్తి స్థాయి ఐటీ హబ్, ఉద్యోగాల కేంద్రంగా అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. యువతకు ఉద్యోగాలు కల్పించే వరకు పోరాటం కొనసాగిస్తామని, ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ధర్నా అనంతరం ఙఖీ× నాయకులు ఇండస్ట్రియల్ జోనల్ మేనేజర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. వినతిపత్రాన్ని స్వీకరించిన జోనల్ మేనేజర్ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఙఖీ× జిల్లా అధ్యక్షులు జి. సురేష్, జిల్లా ఉపాధ్యక్షులు శివకుమార్, రాజ్‌కుమార్, జిల్లా సహాయ కార్యదర్శులు అరవింద్, విజయ్, నాయకులు లక్ష్మణ్, అతీష్, శిరీప్రసాద్, అనీల్, నితిన్, విష్ణు, రాము తదితరులు పాల్గొన్నారు.

# మహాధర్నాను విజయవంతం చేయండి

- రియల్ ఎస్టేట్ సంఘం జిల్లా అధ్యక్షులు జంగం రాజలింగం...

**సిద్దిపేట సెప్టెంబర్ 2 ప్రజా తీర్పు**



బుధవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో జిల్లా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 22/ూ +ూ కు నిరసన గాఈ నెల 3న తలపెట్టిన రియల్ వ్యాపారుల మహాధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ రియల్ వ్యాపారుల సంఘం జిల్లా అధ్యక్షులు జంగం రాజలింగం పిలుపునిచ్చారు సిద్దిపేట పాత బస్టాండ్ అంబేద్కర్ చౌరస్తా వద్ద జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపారాలు, ఏజెంట్ ఏజెంట్స్ పెద్ద సంఖ్యలో పాల్గొనాలని అన్నారు జిల్లాలో వేలమంది మంది నిరుద్యోగులు రియల్ ఎస్టేట్ రంగంపై ఆధారపడి జీవిస్తున్నారని వారిని ఇబ్బందులకు గురి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం రోజుకో జీవో పేరుతో ఇబ్బందుల గురి చేస్తుందన్నారు గత రెండున్నర సంవత్సరాలుగా రియల్ ఎస్టేట్ రంగం కుదేలైందని జిల్లాలో వందలాది ఎకరాల్లో 22ఏతో ప్లాట్లు రిజిస్ట్రేషన్ కాకుండా నిషేధింపబడ్డాయని వెంటనే అటు రిజిస్ట్రేషన్లను కొనసాగించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు హైదరాబాదులో కోట్లాది రూపాయలు పెట్టుబడులు పెట్టి వ్యాపారులు వ్యాపారం లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు హైడ్రా పేరుతో గతంలో కొన్నటువంటి ప్లాట్లలో ఇల్లు నిర్మించుకుంటే కూల్చివేయడం అత్యంత దారుణం అన్నారు ఇల్లు నిర్మించుకోవడానికి అధికారులే అనుమతులు ఇచ్చి ఈరోజు అదే అధికారులు నిషేధ స్థలాలని నాలాలని కూల్చివేయడం అత్యంత దారుణం జిల్లాల్లో గతంలో చేసినటువంటి వెంచర్లలో ఒక్కొక్క ప్లాటు నాలుగు సార్లు చేతులు మారినప్పటికీ అంటే రిజిస్ట్రేషన్లు అయినప్పటికీ నేడు 22ఏ పేరుతో నిషేధ జాబితాలోకి తీసుకురావడం ప్రభుత్వం ప్రజా వ్యతిరేక తీర్పు నిదర్శనం ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం రియల్ ఎస్టేట్ రంగాన్ని దానిపై ఆధారపడి జీవిస్తున్న పెట్టుకొని ప్రజలకు రియల్ ఎస్టేట్ గ్రంథానికి ఇబ్బందులు కరగకుండా 22ఏ తో పాటు ఇతర జీవోలను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం రియల్ ఎస్టేట్ రంగం అభివృద్ధి చెందితే రాష్ట్ర ప్రభుత్వ ఖజానా మరింత పెరుగుతుందని నిరుద్యోగులు స్వయం ఉపాధి పొందుతారని ఈ సందర్భంగా గుర్తు చేశారు రియల్ ఎస్టేట్ రంగంలో ఉన్నటువంటి నిరుద్యోగులు ఏ రాజకీయ పార్టీలకు సంబంధించిన వారు కాదని ఇలాంటి పరిస్థితులు నెలకొంటే రాబోవు ఎన్నికలలో ఇట్టి జీవోలను తుంగలో తొక్కి కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు అధికారంలో ఉన్నటువంటి అందరూ రియల్ ఎస్టేట్ రంగంలో సంపాదించుకున్న వారే నేడు మరిచిపోయి అదే రంగాన్ని ఇబ్బందులకు గురి చేయడం తగదని విమర్శించారు వెంటనే రాష్ట్ర ప్రభుత్వం బేసరత్తుగా 22 వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం ఈ కార్యక్రమంలో రియల్ ఎస్టేట్ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పైస రంగయ్య, భాస్కర్ రెడ్డి,జాలపల్లి కృష్ణ కార్యదర్శి చింతలయాదగిరి,జిల్లా నాయకులు జీవన్ రెడ్డి శ్రీనివాస్, నర్సిహ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు



# దళిత ద్రోహి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

- బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు సిహెచ్ శ్రీకృష్ణదేవరాయలు

**(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) సెప్టెంబర్ 2**

రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూని చేస్తుందని బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు చిలుముల శ్రీకృష్ణ దేవరాయలు అన్నారు. బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర శాఖ పిలుపు మేరకు మంచిర్యాల జిల్లా తాండూరు మండలం మాదారంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద రేవంత్ రెడ్డి ఫోటోతో కూడిన ప్లకార్డ్స్ తో నిరసన చేపట్టారు.కాంగ్రెస్ కార్యకర్తలు రాష్ట్ర కార్యాలయంపై,సంత్ రవిదాస్ మహారాజ్ చిత్రపటంపై నలుపు రంగు చల్లి అవమానించడం కాంగ్రెస్ పార్టీ విధానానికి నిదర్శనమేనని అన్నారు.ఎస్సీ సమాజం మనోభావాలను దెబ్బతీసే చర్య అన్నారు. రాజకీయ భేదాలు ఉండవచ్చు కానీ మహనీయుల చిత్రాలను అవమానించడం ఏ మాత్రం సమర్ధనీయం కాదన్నారు ఈ ఘటనపై పోలీసులు నిష్పక్షపాతంగా దర్యాప్తు చేసి, బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలి.ఎస్సీ సమాజానికి న్యాయం కావాలి ఎస్సీ సమాజం ఎవరి దయాదాక్షిణ్యాలపై ఆధారపడటం లేదు. రాజ్యాంగం కల్పించిన హక్కులు, ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలే మా డిమాండ్.ఎస్సీలకు ఇచ్చిన హామీలను కాగితాలకే పరిమితం చేయకుండా కాలపరిమితితో అమలు చేయాలి.ఎస్సీ డిక్లరేషన్ హామీలపై ప్రశ్నలు ఎన్నికల సమయంలో ఎస్సీ సమాజానికి ఇచ్చిన హామీలను ప్రభుత్వం గుర్తు చేసుకోవాలి.ఎస్సీ డిక్లరేషన్‌లో ప్రకటించిన ప్రతి హామీపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలి.ఏ హామీ అమలైంది? ఏది అమలు కాలేదు? ఎంత నిధులు కేటాయించారు? ఎంత ఖర్చు చేశారు? అనే వివరాలను ప్రజల ముందు ఉంచాలి.విద్య, ఉద్యోగాలు, గృహాలు, భూమి, ఆర్థిక సాధికారత, సంక్షేమ పథకాల విషయంలో ఎస్సీలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి.విద్యార్థుల సమస్య,ఎస్సీ విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలి. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల కారణంగా విద్యార్థుల చదువులు ఆగిపోయే పరిస్థితి రాకూడదు.విద్యే ఎస్సీ సమాజం అభివృద్ధికి ప్రధానమైన మార్గం కాబట్టి విద్యకు సంబంధించిన హామీలను అత్యంత ప్రాధాన్యతతో అమలు చేయాలి.ఆత్మగౌరవం కోసం పోరాటం,సంత్ రవిదాస్ మహారాజ్‌ను,అవమానించడం అంటే ఆయన చూపిన సమానత్వ మార్గాన్ని అవమానించడమే. ఎస్సీ సమాజం శాంతియుతంగా, ప్రజాస్వామ్య పద్ధతిలో తన ఆత్మగౌరవం కోసం పోరాడుతుంది. సంత్ రవిదాస్ మహారాజ్ చిత్రపటాన్ని అవమానించిన వారిపై అట్రాసిటీ కేసు నమోదు చేసిచట్టపరమైన చర్యలు తీసుకోవాలి. ఎస్సీ సమాజం యొక్క ఆత్మగౌరవాన్ని కాపాడాలి. ఎస్సీ డిక్లరేషన్‌లో ఇచ్చిన ప్రతి హామీని ప్రభుత్వం వెంటనే అమలు చేయాలి. హామీల అమలుకు స్పష్టమైన కార్యాచరణ, కాలపరిమితిని ప్రకటించాలి. ఎస్సీ సమాజానికి న్యాయం జరిగే వరకు మా ప్రజాస్వామ్య పోరాటం కొనసాగుతుంది. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు దూడపాక భరత్ కుమార్, బిజెపి జిల్లా కార్యదర్శి రామగౌని మహిధర్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి పుట్ట కుమార్,మండల కార్యదర్శి గాదె రాజేశం,మండల నాయకులు ఆవుల చందు, ఆనంద్, త్రినాథ్ ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా వార్షిక క్రీడా పోటీలకు శ్రీకారం చుట్టిన జి.ఎం

- ఇల్లందు ఏరియాను క్రీడల్లో కోల్ ఇండియా స్థాయిలో నిలపాలి
- జి.ఎం. శ్రీ వి. కృష్ణయ్యలి

**(పొనకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పు) సెప్టెంబర్ 02**

ఇల్లందు :ఏరియాలోని రన్స్ అండ్ గోల్స్ స్టేడియంలో వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ (ఔూ ఉ +ూ), ఇల్లందు ఏరియా ఆధ్వర్యంలో 2026--27 సంవత్సరానికి సంబంధించిన విభాగాల స్థాయి వార్షిక క్రీడా పోటీలను ఏరియా జనరల్ మేనేజర్ మరియు ఔూ ఉ +ూ ప్రెసిడెంట్ శ్రీ వి. కృష్ణయ్య బుధవారం ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా జి.ఎం. వి. కృష్ణయ్య కబడ్డీ మరియు బాల్ బ్యాడ్మింటన్ పోటీలను ప్రారంభించి, క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. అనంతరం క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ, సింగరేణి సంస్థ ప్రతి సంవత్సరం ఉద్యోగులలో క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు వివిధ క్రీడా పోటీలను నిర్వహిస్తోందన్నారు. ఉద్యోగ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించడంతో పాటు క్రీడల్లో కూడా ఉద్యోగులు చురుకుగా పాల్గొని తమలోని ప్రతిభను చాటాలని సూచించారు. క్రీడలు ఉద్యోగుల్లో క్రమశిక్షణ, ఆరోగ్యం, సమిష్టి భావన, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఇల్లందు ఏరియా నుంచి ప్రతిభావంతులైన క్రీడాకారులు వెలుగులోకి వచ్చి, కోల్ ఇండియా స్థాయిలో ఇల్లందు ఏరియాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ పోటీల్లో కే.ఓ.సి., జే.కే.ఓ.సి. ఓసి మరియు ఇతర విభాగాల జట్లు ఉత్సాహంగా పాల్గొన్నాయి. కబడ్డీ పోటీల్లో కే.ఓ.సి. -- జే.కే.ఓ.సి. ఓసి జట్టు విజేతగా నిలవగా, బాల్ బ్యాడ్మింటన్ పోటీల్లో ఇతర విభాగాల జట్టు విజేతగా నిలిచింది. పోటీల సందర్భంగా క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో డిజి.ఎం. (పర్సనల్) అజ్మీర తుకారాం, డిజి.ఎం. (సివిల్) రవికుమార్, పర్చేస్ అధికారి ఎస్. దిలీప్ కుమార్, ఎం.వి.టి.సి. అధికారి ఆర్.ఎం. వెంకటేశ్వర్లు, అధికారుల సంఘం ప్రతినిధి ఏ.జి. శివప్రసాద్, గుర్తింపు సంఘం బ్రాంచ్ సెక్రటరీ నజీర్ అహ్మద్, ప్రాతినిధ్య సంఘం ప్రతినిధి జె. వెంకటేశ్వర్లు, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ జి. సుధాకర్, గౌరవ కార్యదర్శి/వెల్ఫేర్ ఆఫీసర్ ఎస్. అశోక్, క్రీడా సమన్వయకర్త అజ్మీర కిషోర్, జనరల్ కెప్టెన్ రాకూరి బాబురావు, సీనియర్ ప్లేయర్ (రిఫరీ) సూర్యప్రకాష్, ఇతర అధికారులు, ఉద్యోగులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# గట్టెక్కిన జ్వెరెవ్

యూఎస్ ఓపెన్ మరో భారీ సంచలనం తృటిలో తప్పింది. టోర్నీ టాప్ సీడ్, ఇటీవల ఫ్రెంచ్ ఓపెన్ చాంపియన్‌గా నిలిచిన జర్మనీ స్టార్ అలెగ్జాండర్ జ్వెరెవ్ తొలి రౌండ్‌లోనే అనామక ఆటగాడి చేతిలో ఓటమి అంచుల్లోంచి తేరుకొని గట్టెక్కాడు. సోమవారం జరిగిన పురుషుల సింగిల్స్ తొలి రౌండ్ మ్యాచ్‌లో ఇటలీకి చెందిన ప్రపంచ 89వ ర్యాంకర్ లోరెంజో సోనెగో.. జ్వెరెవ్‌కు చుక్కలు చూపెట్టాడు. దాదాపు ఐదు గంటల పాటు సాగిన ఈ పోరులో జ్వెరెవ్ 6-4, 3-6, 6-7(7/9), 7-5, 6-4తో అతి కష్టమ్మీద విజయం సాధించాడు.

# మహిళా నాయకురాలిపై అనుచిత పోస్టులు.. చర్యలు తీసుకోవాలి

- పోలీస్ కానిస్టేబుల్ కె. అనిల్‌పై సమగ్ర విచారణ జరిపించాలి
- తెలంగాణ రక్షణ సేన జిల్లా బాధ్యుడు గుంజపడుగు హరిప్రసాద్

**కరీంనగర్, సెప్టెంబర్ 2 (ఇమ్రాన్ జోహ్రా -- ప్రజా తీర్పు):**



తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర అధ్యక్షురాలు కవితమ్మపై సోషల్ మీడియాలో అనుచిత, అవమానకర వ్యాఖ్యలు చేసిన వారిపై చట్టపరమైన, శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ రక్షణ సేన కరీంనగర్ జిల్లా బాధ్యుడు గుంజపడుగు హరిప్రసాద్ డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం కరీంనగర్‌లోని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో హరిప్రసాద్ ఆధ్వర్యంలో పోలీసులకు ఫిర్యాదు అందజేశారు. ఫేస్‌బుక్, ఎక్స్ (ట్విట్టర్), ఇతర సోషల్ మీడియా వేదికల్లో కవితమ్మను కించపరిచేలా వ్యాఖ్యలు చేసిన పోలీస్ కానిస్టేబుల్ కె. అనిల్‌పై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరినట్లు తెలిపారు. ఈ సందర్భంగా హరిప్రసాద్ మాట్లాడుతూ.. పోలీస్ శాఖలో బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న వ్యక్తి ఒక మహిళా రాజకీయ నాయకురాలిపై ఈ విధంగా అనుచిత వ్యాఖ్యలు చేయడం తీవ్రంగా ఖండించాల్సిన విషయమన్నారు. మహిళా నాయకురాలి గౌరవం, ప్రతిష్టను కించపరిచేలా సోషల్ మీడియాలో వ్యాఖ్యలు చేయడం యావత్ మహిళా లోకాన్ని అవమానపరిచినట్లేనని అన్నారు. కానిస్టేబుల్ అనిల్ చేసిన వ్యాఖ్యలపై సమగ్ర విచారణ జరిపించి, ఆయనపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ వ్యాఖ్యల వెనుక ఎవరైనా ఉన్నారా అనే అంశాన్ని కూడా దర్యాప్తు ద్వారా తేల్చాలని కోరారు. ప్రజలకు రక్షణ కల్పించాల్సిన పోలీస్ ఉద్యోగంలో ఉన్న వ్యక్తి మహిళల గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యతను విస్మరించి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ఆమోదయోగ్యం కాదని అన్నారు. ప్రభుత్వం, పోలీస్ శాఖ వెంటనే స్పందించి నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని గుంజపడుగు హరిప్రసాద్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ లింగంపల్లి నాగరాజు, కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ అంకం శివరాణి, మానకొండూర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ చెన్నమల్ల చైతన్య, చొప్పదండి నియోజకవర్గ నాయకులు మ్యాకల తిరుపతి, జిల్లా పార్టీ నాయకులు రంగరవేణి లక్ష్మణ్, కుతాడి శ్రీనివాస్, శ్రీరాముల రమేష్, బసవేణి రాజేందర్, ఎండి హుస్సేన్, ఎండి రాజీ, మడిపల్లి వినీత్, బాండారి అభిరామ్, జిల్లా మహిళా నాయకురాళ్లు జంగ అపర్ణ, అసియా సుల్తానా, పల్లె శారద, తుత్తేవార్ ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల సదరం సర్టిఫికెట్లకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలి

- డిప్యూటీ కలెక్టర్‌కు వినతిపత్రం అందించిన సామాజిక కార్యకర్త తుడుం శ్రీనివాస్

**(వినోద్, కీసర ప్రజా తీర్పు మేడ్చల్) సెప్టెంబర్ 02**



మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా వ్యాప్తంగా దివ్యాంగుల సదరం (ఖఐ×ఐ) సర్టిఫికెట్ల రెన్యూవల్, కొత్త దరఖాస్తుల పరిశీలన కోసం తక్షణమే ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని కీసర మండల సామాజిక సేవా కార్యకర్త తుడుం శ్రీనివాస్ డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా డిప్యూటీ కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఫైజాన్ అహ్మద్, ఐ.ఏ.ఎస్.ను ఆయన కలెక్టరేట్‌లో కలసి ఈ మేరకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా తుడుం శ్రీనివాస్ మాట్లాడుతూ.. జిల్లాలో ఆసరా పెన్షన్‌పై ఆధారపడుతున్న పేద, అర్హులైన దివ్యాంగులకు గడువులోగా సదరం సర్టిఫికేట్లు అందుబాటులోకి రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సర్టిఫికెట్ల గడువు ముగిసిన వారు, కొత్తగా దరఖాస్తు చేసుకునే వారి కోసం జిల్లా స్థాయిలో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేయాలని కోరారు. దరఖాస్తుల స్వీకరణ, స్లాట్ బుకింగ్, వైద్య పరీక్షలు, సర్టిఫికెట్ల జారీ ప్రక్రియను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని, అలాగే మీసేవా కేంద్రాల్లో దివ్యాంగుల కోసం ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.

**ఈ నెల 15 లోపు దరఖాస్తు చేసుకోవాలి**

తలసేమియా, హిమోఫిలియా, సికిల్ సెల్ ఎనిమియా, డయాలసిస్ బాధితులు కూడా ఆసరా పెన్షన్‌కు అర్హులని అధికారులు తెలిపారు. అర్హులైన దివ్యాంగులందరూ ఈ నెల 15వ తేదీలోపు ఆసరా పెన్షన్‌కు దరఖాస్తు చేసుకుని, సదరం స్లాట్‌ను త్వరగా బుక్ చేసుకోవాలని సూచించారు. వినతిపత్రాన్ని స్వీకరించిన డిప్యూటీ కలెక్టర్ స్పందిస్తూ.. సమస్యను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.



# ప్రభుత్వ వైద్య సేవలపై ప్రజల్లో విశ్వాసం పెంచేందుకు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డా. కె. ఆనంద్ ఆకస్మిక తనిఖీ

**(వినోద్, ప్రజా తీర్పు ?కుషాయిగూడ మేడ్చల్) సెప్టెంబర్ 02**

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డా. కె. ఆనంద్ ఆకస్మికంగా పర్యటించారు. ప్రభుత్వ వైద్య సేవలపై ప్రజల్లో మరింత విశ్వాసం పెంచడం, నాణ్యమైన వైద్యం అందుతోందనే భరోసా కల్పించడమే ఈ సందర్శన ముఖ్య ఉద్దేశం. ఈ తనిఖీలో భాగంగా డా. కె. ఆనంద్ తన అధికారి హోదాను పక్కనపెట్టి, స్వయంగా ఒక వైద్యుడిగా రోగి ఆరోగ్య పరిస్థితిని పరిశీలించారు. రోగితో నేరుగా మాట్లాడి సమస్యను తెలుసుకుని, అవసరమైన వైద్య సలహాలు ఇవ్వడంతో పాటు మందులను సూచించారు. అలాగే ఆరోగ్య కేంద్రంలోని రోగుల రిజిస్టర్లు, వైద్య రికార్డులు, మందుల నిల్వలు మరియు సేవల నిర్వహణను పరిశీలించారు. వైద్య సిబ్బందితో మాట్లాడి, ప్రతి రోగికి సమయానికి, గౌరవంగా, నాణ్యమైన వైద్యం అందించాలని ఆదేశించారు.




# సెప్టెంబర్ 6న టి యు సి ఐ రాష్ట్ర కౌన్సిల్ ను జయప్రదం చేయండి

- సింగరేణిలో కాంట్రాక్టు కార్మికుల వేతనాలు ఇక నైనా పెంచండి
- కాంట్రాక్టు కార్మికుల రెక్కల కష్టంతో సింగరేణి నడుస్తుంది
- 9, సంవత్సరాల నుండి సింగరేణిలో వేతనాలు పెరగడంలేదు

**(పొనకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పు) సెప్టెంబర్ 02**

టేకులపల్లి :ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం టేకులపల్లి సింగరేణి హైటెక్ కాలనీలో కాంట్రాక్ట్ కార్మికుల సమావేశం, టేకులపల్లి ఏరియా కార్యదర్శి జరుపుల సుందర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ యాకుబ్ షావలి, జిల్లా సహాయ కార్యదర్శి రామ్ సింగ్ పాల్గొని మాట్లాడుతూ కోయగూడెం ఓబీ కంపెనీ ఎల్ ఎస్ ఎన్ టెండర్ అయిపోయింది. కార్మికుల బకాయిలు, కాంట్రాక్టర్ చెల్లించాలని కోరారు. ఈనెల 6న ఖమ్మం రామ నరసయ్య విజ్ఞాన కేంద్రంలో టి యు సి ఐ తెలంగాణ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ జయప్రదం చేయాలని కాంటాక్ట్ కార్మికులకు పిలుపునిచ్చారు. అనంతరం వారు మాట్లాడుతూ. సింగరేణిలో కాంట్రాక్టు కార్మికుల శ్రమ దోపిడి జరుగుతుందని 9 సంవత్సరాల నుండి కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచడం లేదని అన్నారు. కనీసం ఆ కార్మికులకు పండగ సెలవులు చట్టబద్ధహక్కులు కూడా వర్తించడం లేదని అన్నారు.ఒక కిలో పంచదార 60 రూపాయలకు పెరిగింది. ఒక నూనె ప్యాకెట్ ధర రెండు వందల రూపాయలకి పెరిగిందన్నారూ. నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. కానీ ఈ కార్మికుల వేతనాలు మాత్రం పెంచటానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు చేయి రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు ఈనెల 7 నుంచి ప్రారంభం కానున్నాయని కోల్ బెల్ట్ లో ఉన్న ఎమ్మెల్యేలు ఈ కాంట్రాక్టు కార్మికుల వేతనాల సమస్యపై చర్చించి వేతనాలు పెరిగే విధంగా చూడాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో శివయ్య ప్రసాద్ ఎర్రమ్మ రవి,బాలు,పుల్లయ్య కౌసల్య ,జ్యోతి,నాగమణి,ఉప్పయ్య పాల్గొన్నారు



## ఘనంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి

**(పొనకంటి ఉపేందర్ రావు ప్రజా తీర్పు) సెప్టెంబర్ 02**

టేకులపల్లి: మండలం బోడు క్రాస్ రోడ్డు నందు దివంగత నేత, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డా. వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. పేదలు, రైతులు, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం వైయస్ రాజశేఖర్ రెడ్డి చేసిన సేవలను నాయకులు స్మరించుకున్నారు. ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని కాంగ్రెస్ పార్టీ నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరం సురేందర్, మండల అధ్యక్షులు లక్కినేని శ్యామ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఖాదర్ బాబు, ప్రధాన కార్యదర్శి కాలే ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈది గణేష్, ఇస్లావత్ రెడ్యానాయక్, పోశాలు, లక్ష్మయ్య, ముచ్చా సుధాకర్, సర్పంచ్ కోరం హనుమంతు, ధర్మయ్య, సంజయ్, బొడ్డు అశోక్, నవీన్, సర్దార్, రాందాస్, నాగేశ్వరావు, ధరావత్ హరి, నరసయ్య, సురేష్, ధర్మ, శేఖర్, తదితరులు పాల్గొన్నారు. కార్యకర్తలు, అభిమానులు, స్థానిక ప్రజలు పాల్గొని మహానేతకు ఘన నివాళులు అర్పించారు.



## గోపాల్‌రావుపేట రైతు వేదికలో రైతులకు అవగాహన

**రామడుగు, సెప్టెంబర్ 02 (ప్రజాతీర్పు ప్రతినిధి)**

రామడుగు మండలం గోపాల్‌రావుపేట రైతు వేదికలో వ్యవసాయ శాఖ, వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెండు రోజుల రైతుల శిక్షణ కార్యక్రమం బుధవారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు రైతులకు వివిధ వ్యవసాయ అంశాలపై అవగాహన కల్పించారు. ముఖ్య అతిథిగా హాజరైన కేవీకే శాస్త్రవేత్త డా. శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ వరి పంటలో ఆశించే చీడపీడల యాజమాన్యం, నేల మరియు విత్తనం ద్వారా వచ్చే తెగుళ్ల నివారణ చర్యలను వివరించారు. సుడోమోనాస్, ట్రైకోడెర్మా వంటి జీవ శిలీంద్రాలను వినియోగించడం ద్వారా పంటలను తెగుళ్ల నుంచి రక్షించుకోవచ్చని తెలిపారు. ప్రకృతి వ్యవసాయంపై కూడా రైతులకు అవగాహన కల్పించారు. చొప్పదండి డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు ప్రియదర్శిని మాట్లాడుతూ పురుగుమందుల అవశేషాల వల్ల కలిగే ఆరోగ్య సమస్యలు, వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఉద్యాన శాఖ అధికారి స్వాతి ఆయిల్‌పామ్ సాగు, దిగుబడులు, కూరగాయల సాగుపై రైతులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ప్రభావతి, గోపాల్‌రావుపేట సర్పంచ్ ఎడవెల్లి వనజ నరేందర్‌రెడ్డి, గుండి సర్పంచ్ గుమ్మడి మల్లేశం, ఆత్మ బీటీఎం స్రవంతి, ఆత్మ ఏటీఎం సుమాంజలి, గోపాల్‌రావుపేట క్లస్టర్ ఏఈఓ అనంతరాజ్‌తో పాటు మండలంలోని రైతులు పాల్గొన్నారు.



## ఘనంగా ఏ పి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

**జమ్మికుంట, సెప్టెంబర్ 02 ప్రజాతీర్పు**

జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌక్ వద్ద జనసేన పార్టీ అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను బుధవారం జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ చౌక్ వద్ద కేక్ కట్ చేసి, ఒకరికొకరు తినిపించుకుంటూ అభిమానులు, నాయకులు శుభాకాంక్షలు తెలుపుతూ నినాదాలతో హోరెత్తించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పార్టీ నాయకులు మాట్లాడుతూ... ప్రజల శ్రేయస్సు కోసం, సమాజ మార్పు కోసం అంకితభావంతో పనిచేస్తున్న పవన్ కళ్యాణ్ ఆయురారోగ్యాలతో, ఎల్లవేళలా ప్రజలకు సేవ చేసే శక్తిని భగవంతుడు ప్రసాదించాలని కోరుకున్నారు. ఆయన నాయకత్వంలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ వేడుకల్లో జనసేన పార్టీ స్థానిక నాయకులు, జనసైనికులు పవన్ కళ్యాణ్ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నిజాంసాగర్ ఆయకట్టుకు సాగునీరు -పూజలతో కాలువకు నీటీ విడుదల చేసిన ఎమ్మెల్యే

**నిజాంసాగర్ / సెప్టెంబర్ 2( ప్రజా తీర్పు)**



నిజాంసాగర్ ప్రాజెక్టు ప్రధాన కాలువకు బుధవారం జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు, ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి పూజలు నిర్వహించి సాగునీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు మాట్లాడుతూ చివరి ఆయకట్టు వరకు ప్రతి ఎకరాకు సాగునీరు అందేలా పక్కా ప్రణాళికతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైతులు నీటిని పొదుపుగా, సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు. రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో కామారెడ్డి డీసీసీ అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

# జమ్మికుంటలో మండల స్థాయి ఎస్‌జీఎఫ్ క్రీడా పోటీలు

**జమ్మికుంట సెప్టెంబర్ 02 ప్రజాతీర్పు**




స్థానిక మండల వనరుల కేంద్రంలో ఎంఆర్‌సీ మండల విద్యాధికారి మంథని హేమలత ఆధ్వర్యంలో పాఠశాలల క్రీడా సమైక్య (ఎస్‌జీఎఫ్) సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జమ్మికుంట మండల పరిధిలోని వివిధ పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారని మండల ఎస్‌జీఎఫ్ కార్యదర్శి ప్రేమలత తెలిపారు. అండర్-14, అండర్-17 విభాగాలలో బాలబాలికలకు ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, అథ్లెటిక్స్ అంశాలలో క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. జమ్మికుంటలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఈ నెల 9వ తేదీ నుండి 11వ తేదీ వరకు మండల స్థాయి ఎంపిక పోటీలు టోర్నమెంట్ కమ్ సెలక్షన్స్ జరుగుతాయని తెలిపారు. ఈ నెల 9వ తేదీన అండర్-14 మరియు అండర్-17 బాలికల విభాగంలో ఖోఖో, కబడ్డీ, వాలీబాల్ పోటీలు. ఈ నెల 10వ తేదీన అండర్-14, అండర్-17 బాలుర విభాగంలో ఖోఖో, కబడ్డీ, వాలీబాల్ పోటీలు. ఈ నెల 11వ తేదీన అండర్-14, అండర్-17 బాలబాలికలకు అథ్లెటిక్స్ విభాగంలోపోటీలు. వయోపరిమితి అర్హతలు అండర్-14 విభాగం 01-01-2013 నాటికి లేదా ఆ తర్వాత జన్మించిన వారు అర్హులు. అండర్-17 విభాగం 01-01-2010 నాటికి లేదా ఆ తర్వాత జన్మించిన వారు అర్హులు. ఈ మండల స్థాయి పోటీల్లో ఎంపికైన క్రీడాకారులు కరీంనగర్ జిల్లాలో జరిగే జిల్లా స్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు. పోటీలలో పాల్గొనే వారు జమ్మికుంట పరిధిలోని పాఠశాలలు ఈ నెల 8వ తేదీ లోపు తమ పేర్లను నమోదు చేసుకోవాలని, అదే రోజున డ్రా తీయనున్నట్లు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో వ్యాయామ ఉపాధ్యాయులు వి. శ్రీలత, జి. రేణుక, జి. శ్రీను, హఫ్సా తదితరులు పాల్గొన్నారు. పోటీలకు సంబంధించిన ఇతర వివరాలు నమోదు కోసం జమ్మికుంట మండల కన్వీనర్ వి. ప్రేమలత జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, జమ్మికుంట, ఫోన్ నెంబర్ 8099690998 ను సంప్రదించగలరని కోరారు.

## ఈతబాయి సంపుటికి రాష్ట్ర స్థాయి కాళోజి పురస్కారం

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) సెప్టెంబర్ 2.**



కళాశ్రీ ఈశ్వరమ్మ సాహిత్య పీఠం, జగిత్యాల ఆధ్వర్యంలో... సెప్టెంబర్ 9 బుధవారం రోజున ప్రజాకవి స్వర్గీయ కాళోజి నారాయణ రావు జయంతి మరియు తెలంగాణ భాష దినోత్సవం పురస్కరించుకుని జగిత్యాల జిల్లా తక్కల పెల్లి కు చెందిన ఈతబాయి సంపుటి కవి, రచయిత, ఉపాధ్యాయులు డా. ముత్యంపేట గంగాధర్ కు రాష్ట్ర స్థాయి కాళోజి పురస్కార ప్రదానం చేయనున్నట్లు కళాశ్రీ అధినేత గుండేటి రాజు తెలిపారు. సెప్టెంబర్ 9 బుధవారం

సాయంత్రం 5 గంటల నుండి స్థానిక పెన్షనర్ భవన్ జగిత్యాల లో జరిగే కాళోజి జయంతి వేడుకలలో ప్రముఖుల చేతుల మీదుగా అందజేయనున్నట్లు తెలిపారు. స్థానిక పెన్షనర్ భవన్, తహసిల్ చౌరస్తా, జగిత్యాల యందు నిర్వహిస్తున్నట్లు గుండేటి రాజు కళాశ్రీ అధినేత. నిర్వహకులు... అయిత అనిత మద్దెల సరోజన లక్కరాజు శ్రీలక్ష్మి పత్తిపాటి రూపలత ఉజగిరి జమున కటుకం కవిత తెలిపారు. కళా సాహిత్యాభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.




## అంబేద్కర్ స్టేడియంలో వాకర్స్ కోసం హెల్త్ క్యాంప్

**(వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్) సెప్టెంబర్ 2**

వాసుదేవ హాస్పిటల్, వే హోమియోకేర్ , అసోసియేషన్ ఆఫ్ అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్, డిస్ట్రిక్ట్ 137ఏ సహకారంతో బిఆర్ అంబేద్కర్ స్టేడియంలో ఉదయం వాకింగ్ చేసే వారి కోసం మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఉదయం 5:00 గంటల నుంచి 9:00 గంటల వరకు జరిగిన ఈ ఆరోగ్య శిబిరంలో పలువురు మార్నింగ్ వాకర్స్ పాల్గొన్నారు. ఈ శిబిరంలో 100 మందికి పైగా వ్యక్తులకు బ్లడ్ షుగర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. పరీక్షల్లో ఎక్కువమందికి రక్తంలో చక్కెర స్థాయిలు సాధారణంగా ఉండగా, కొంతమందిలో స్వల్పంగా షుగర్ స్థాయిలు ఎక్కువగా ఉన్నట్లు గుర్తించారు. వారికి క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని, ఆరోగ్యకరమైన జీవనశైలిని పాటించాలని వైద్యులు సూచించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనివాస ఎలగందుల మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా బీపీ, బ్లడ్ షుగర్, థైరాయిడ్ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. శరీర బరువును నియంత్రణలో ఉంచుకుని బిఎంఐ సాధారణ స్థాయిలో ఉండేలా చూసుకోవాలని, సమతుల్య ఆహారం తీసుకోవడంతో పాటు నిత్య వ్యాయామం చేసి ఆరోగ్యకరమైన జీవనశైలిని పాటించాలని సూచించారు. ఈ హెల్త్ క్యాంప్‌లో వాసుదేవ హాస్పిటల్ వైద్య బృందానికి చెందిన డాక్టర్ సౌమ్య ఎలగందుల డాక్టర్ సాయి మేఘనా డాక్టర్ ప్రీతమ్ డాక్టర్ తేజస్విని డాక్టర్ సునీల్ పాల్గొని వాకర్స్‌కు వైద్య పరీక్షలు నిర్వహించి ఆరోగ్య సూచనలు అందించారు. అసోసియేషన్ ఆఫ్ అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్, డిస్ట్రిక్ట్ 137ఏ తరపున డిస్ట్రిక్ట్ గవర్నర్ కొంజర్ల మహేష్, ఇంజనీర్ కోల అన్నారెడ్డి పులాల శ్యామ్ కార్యక్రమంలో పాల్గొన్నారు.




## నానో ఎరువుల వాడకం వల్ల పంట అధిక దిగుబడి

- ఎండపల్లి మండల వ్యవసాయాధికారి కమల్ల మహేష్

**( ఎలుక భగవాన్ యాదవ్, ప్రజాతీర్పు, ఎండపల్లి)సెప్టెంబర్ 02:**

నానో ఎరువుల వాడకం వల్ల పంటకు ఎక్కువ పోషణ లభించి అధిక దిగుబడి వస్తుందని, రైతులు ఆర్థికంగా వృద్ధి చెందడానికి నానో ఎరువులు ఎంతగానో ఉపయోగపడతాయని ఎండపల్లి మండల వ్యవసాయాధికారి కమల్ల మహేష్ పేర్కొన్నారు బుధవారం ఎండపల్లి మండల కేంద్రంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ ) పథకం ద్వారా నానో యూరియా, డీఏపీ వినియోగంపై రైతులకు క్షేత్రస్థాయిలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి కమల్ల మహేష్ రైతులకు నానో ఎరువులు వాడకం వల్ల కలిగే ప్రయోజనాలను క్షుణ్ణంగా వివరించారు. నానో ఎరువుల వల్ల మొక్కలకు పోషకాలు నేరుగా అంది పంట వేగంగా వృద్ధి చెంది దిగుబడి పెరుగుతుందని, కొనుగోలు వ్యయం, రవాణా ఖర్చులు ఆదా అవుతాయన్నారు. అంతేకాకుండా రసాయన ఎరువులను మితిమీరి భూమిలో వేయడం వల్ల నేల గట్టిపడి, జీవసారం కోల్పోతుంది. నానో ఎరువులను ఆకులపై పిచికారీ చేయడం వల్ల భూసారం దెబ్బతినకుండా ఉంటుందని, భూగర్భ జలాలు విషపూరితం కాకుండా నివారిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారిణి సూత్రపు లావణ్య, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మూడు గ్రామాల్లో పెన్షన్ల తనిఖీ

**రామడుగు, సెప్టెంబర్ 02 (ప్రజాతీర్పు ప్రతినిధి)**



రామడుగు మండలంలోని గోపాల్‌రావుపేట, వెదిర, వెలిచాల గ్రామాల్లో బుధవారం పెన్షన్లకు సంబంధించి తనిఖీ (ఆడిట్) నిర్వహించారు. గతంలో మంజూరైన పెన్షన్ల వివరాలను పరిశీలించేందుకు కరీంనగర్ డీఆర్‌డీఓ కార్యాలయం నుంచి ముగ్గురు సభ్యులతో కూడిన కేంద్ర బృందం ఆయా గ్రామాల్లో పర్యటించింది. కేంద్ర బృందంలో సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ వనితా చౌదరి, శారద పుల్వారి, నవీట్ ఉన్నారు. వారికి సహాయకులుగా డీఆర్‌డీఓ కార్యాలయానికి చెందిన ఏపీఎంలు టీ. ప్రభాకర్, పి. సంతోష్ వ్యవహరించారు. బృందం పెన్షనర్ల వివరాలు, సంబంధిత రికార్డులను పరిశీలించి తనిఖీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజేశ్వరి, మూడు గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, పెన్షనర్లు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో గణేష్ నిమజ్జనం నిర్వహించాలి

- మేయర్ కొలగాని శ్రీనివాస్

**(వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్ కరీంనగర్) సెప్టెంబర్ 02**



వినాయక నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా నిర్వహించనున్న గణేష్ నిమజ్జన కార్యక్రమాలు ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా సజావుగా జరిగేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా నగరంలోని కొత్తపల్లి గణేష్ నిమజ్జన స్థలాన్ని మేయర్ శ్రీనివాస్ సందర్శించి, అక్కడ జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. నిమజ్జనానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. నిమజ్జన ప్రదేశంలో పరిశుభ్రత, తాగునీటి వసతి, విద్యుత్ వెలుగులు, పారిశుద్ధ్య నిర్వహణ తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని మేయర్ ఆదేశించారు. పెద్ద సంఖ్యలో భక్తులు నిమజ్జన కార్యక్రమానికి హాజరయ్యే అవకాశం ఉన్నందున సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. భక్తుల సౌకర్యం, ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ నిమజ్జన ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలని, కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని మేయర్ కొలగాని శ్రీనివాస్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, కార్పొరేటర్లు వాసాల రమేష్, వేముల కవిత చంద్రశేఖర్, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# హుజూరాబాద్‌లో బీఆర్ఎస్ భారీ నిరసన

- కాంగ్రెస్ 1000 రోజుల పాలనపై '420 హామీలు 420 ఫిట్లు' ఫ్లెక్సీలతో ఆందోళన
- 'కాంగ్రెస్ బాకీ కార్డు' పంపిణీ చేసిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

**హుజూరాబాద్, సెప్టెంబర్ 02 ప్రజాతీర్పు**



కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తయినా ఎన్నికల హామీలను నెరవేర్చలేదని ఆరోపిస్తూ బీఆర్ఎస్ రాష్ట్రవ్యాప్త పిలుపు మేరకు బుధవారం హుజూరాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ ఆందోళనలో దాదాపు 3,000 మంది పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల వేళ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందంటూ బీఆర్ఎస్ శ్రేణులు నినాదాలు చేశాయి. "420 హామీలు -- 420 ఫిట్లు" అని రాసి ఉన్న భారీ ఫ్లెక్సీని ప్రదర్శించి నిరసన తెలపడమే కాకుండా, "కాంగ్రెస్ బాకీ కార్డు"ను ప్రజలకు పంపిణీ చేస్తూ ప్రచారం నిర్వహించారు.

### హామీలన్నీ పచ్చి మోసం: ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

అనంతరం ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ... దేవుళ్ల సాక్షిగా ప్రమాణాలు చేసి ప్రజలకు గ్యారెంటీ కార్డులు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, 1000 రోజులు గడిచినా ఒక్క హామీని కూడా పూర్తిస్థాయిలో నెరవేర్చలేదని విమర్శించారు. మహిళలకు నెలకు రూ.2,500 సాయం, తులం బంగారం, విద్యార్థినులకు ఉచిత స్కూటీలు, రైతు భరోసా, రూ.2 లక్షల రుణమాఫీ, వడ్లకు క్వింటాలుకు రూ.500 బోనస్, పెంచిన పింఛన్లు, నిరుద్యోగ భృతి, విద్యా భరోసా కార్డులు, 2 లక్షల ఉద్యోగాల భర్తీ వంటి ప్రతి హామీని విస్మరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకు చెల్లించాల్సిన బాకీలను ప్రభుత్వం తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. హామీలన్నీ నెరవేర్చే వరకు బీఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన పోరాడుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బండ శ్రీనివాస్, వాల బాలకిషన్ రావు, పోల్నేని సత్యనారాయణ రావు, నైనేని తిరుపతిరావు, పింగిలి రమేష్‌లతో పాటు జమ్మికుంట, వీణవంక, ఇల్లంతకుంట, కమలాపూర్,మండలాల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



## మన ఊరు మన బడి కార్యక్రమంలో అసంపూర్తిగా నిలిచిపోయిన భవనాన్ని పూర్తి చేయడానికి ముందుకొచ్చిన స్వచ్ఛంద సంస్థ

**(వంజరపు) ఎల్లం ప్రజా తీర్పు ప్రతినిధి మాసాయిపేట్) సెప్టెంబర్ 2**

మెదక్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ,మాసాయిపేట నందు మన ఊరు – మన బడి ద్వారా నిర్మాణము చేపట్టి అసంపూర్తిగా మిగిలిపోయిన అదనపు తరగతి గదుల నిర్మాణము పూర్తి చేయుటకు శ్రీ సుగుణారాం మోహన్ ఎడ్యుకేషనల్ సొసైటీ ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ బృందం సంప్రదించగా వారు అసంపూర్తిగా మిగిలిపోయిన తరగతి గదుల నిర్మాణానికి అంగీకరించారు. దీనికి సంబంధించి జిల్లా కలెక్టర్ గారి ద్వారా అనుమతిని పొంది నేడు తేదీ 02.09.2026 న పాఠశాల ప్రాంగణం నందు భూమి పూజ నిర్వహించారు. ఈ నిర్మాణం లో భాగంగ 5 తరగతి గదులు ,1 కంప్యూటర్ ల్యాబ్ నిర్మించనున్నారు. విద్యార్థుల భవిష్యత్తును మరియు పాఠశాల అవసరాలను దృష్టిలో ఉంచుకొని నిర్మాణానికి అంగీకరించిన సొసైటీ ఫౌండర్ శ్రీమతి రామ లక్ష్మమ్మ , డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి ,శ్రీమతి డాక్టర్ మాధవి లకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ బృందం కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో సొసైటీ ప్రతినిధులు రఘు నందన్ రావు ,గ్రామ సర్పంచ్ కృష్ణ రెడ్డి , ప్రధానోపాధ్యాయులు శ్రీ మధు సూదన్ రావు ,ఉపాధ్యాయులు శ్రీ రంగ రెడ్డి ,హరి రంజన్ శర్మ ,ధర్మపురి , రాజేశ్వర్ రావు ,భద్రయ్య ,నిర్మాణ కేర్ టేకర్ శ్రీ లింగం, పాలకవర్గ వార్డ్ నెంబర్ పాల్గొన్నారు.

## వెలిచాలలో క్షేత్ర సందర్శన

**రామడుగు, సెప్టెంబర్ 02 (ప్రజాతీర్పు ప్రతినిధి)**



రామడుగు మండలంలోని వెలిచాల గ్రామంలో బుధవారం క్షేత్ర సందర్శన (డయాగ్నస్టిక్ ఫీల్డ్ విజిట్) నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు సాగు చేస్తున్న పత్తి, మొక్కజొన్న, వరి పంటలను శాస్త్రవేత్తలు పరిశీలించి, పంటల్లో కనిపించిన పురుగు, తెగుళ్లు, పోషక లోపాల నివారణకు రైతులకు సూచనలు చేశారు. పత్తి పంటలో తామర పురుగు (లీఫ్ హాపర్) ఉధృతి గుర్తించడంతో ఫ్లోనికామిడ్ ఎకరాకు 60 గ్రాముల చొప్పున పిచికారీ చేయాలని సూచించారు. పోషక లోపాల నివారణకు 19,19,19 ఎరువును ఎకరాకు ఒక కిలో చొప్పున పిచికారీ చేయాలని తెలిపారు. మొక్కజొన్నలో విల్ట్ తెగులు గుర్తించగా, కాపర్ ఆక్సీక్లోరైడ్ (సిఓసి) లీటరు నీటికి 3 గ్రాముల చొప్పున పిచికారీ చేయాలని సూచించారు. భవిష్యత్తులో విల్ట్‌ను తట్టుకునే హైబ్రిడ్లను సాగు చేయాలని రైతులకు సూచించారు..వరి పంటలో కాండం తొలుచు పురుగు ఉధృతిని గుర్తించి, నివారణకు కార్టాప్ హైడ్రోక్లోరైడ్ ఎకరాకు 400 గ్రాముల చొప్పున పిచికారీ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ ఏఆర్ఎస్ ప్రిన్సిపల్ సైంటిస్ట్ (ఎంటమాలజీ), హెడ్ డా. బి. రాంప్రసాద్, టీఆర్‌వీకే కరీంనగర్ సైంటిస్ట్ (అగ్రానమీ), హెడ్ డా. పి. మధుకర్‌రావు, ఏఈఓ సిరీష, గ్రామీణ వ్యవసాయ క్షేత్ర అనుభవ కార్యక్రమం విద్యార్థులు, రైతులు పాల్గొన్నారు.



## జమ్మికుంటలో డబ్బులు ఇస్తేనే 'డబుల్ బెడ్ రూమ్' ఇల్లు.!

- వార్డు కౌన్సిలర్ల వసూళ్ల పర్వంపై ప్రజల్లో తీవ్ర ఆందోళన
- సామాన్యుడి సొంతింటి కలపై లంచాల నీడ

**జమ్మికుంట సెప్టెంబర్ 02 ప్రజాతీర్పు**

జమ్మికుంట పురపాలక పరిధిలో జోరుగా ప్రచారమవుతున్న సమాచారం. నిరుపేదలకు ఆసరాగా నిలవాల్సిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కేటాయింపులు, కొందరు వార్డు కౌన్సిలర్ల చేతుల్లో అక్రమ సంపాదనకు మార్గంగా మారాయనే వార్తలు స్థానికంగా చర్చనీయకంగా కొనసాగుతున్నాయి. సొంతింటి కల నెరవేరుతుందని ఆశగా ఉన్న సామాన్యులు, అర్హులైన పేద ప్రజలు ఇళ్ల కోసం తమ వార్డు కౌన్సిలర్లను ఆశ్రయిస్తే... తీవ్ర చేదు అనుభవాలు ఎదురవుతున్నాయి. "కొంత రూపాయలు చేతిలో పెడితేనే మీకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరవుతుంది, లేదంటే జాబితాలో పేరు ఉండదు" అని తెగేసి చెబుతున్నట్లు సమాచారం. అర్హత ఉన్నా డబ్బులు ఇస్తేనే పని జరుగుతుందనే వాతావరణం నెలకొనడంతో పేద ప్రజలు తీవ్ర ఆందోళన, అయోమయానికి గురవుతున్నారు.రూపాయి రూపాయి కూడబెట్టుకుని జీవనం సాగించే పేదలు, డబ్బుల డిమాండ్ విని అవాక్కవుతున్నారు. నిరుపేదలకు ఉచితంగా చేరాల్సిన ప్రభుత్వ ఫలాలను, కొందరు ప్రజాప్రతినిధులు తమ స్వార్థం కోసం వ్యాపారంగా మార్చేశారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.ఈ అక్రమ వసూళ్ల వ్యవహారంపై ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, సమగ్ర విచారణ జరిపించాలని జమ్మికుంట ప్రజలు కోరుతున్నారు. అర్హులకు ఎలాంటి లంచాలు లేకుండా, పారదర్శకంగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కేటాయించాలని, లంచాలు డిమాండ్ చేస్తున్న అధికారులపై ప్రజాప్రతినిధులపై చర్యలు తీసుకోవాలి.

## కాలుష్య పాపం మీదే.. వరదలతో తీవ్రంగా నష్టపోయాం.. పరిహారం చెల్లించండి

ఇటీవల వరద విలయంతో విలవిల్లాడిన నేపాల్ దేశం గ్రీన్‌హౌస్ వాయువును భారీగా విడుదల చేసే భారత్, చైనా, అమెరికా దేశాల నుంచి నష్టపరిహారాన్ని డిమాండ్ చేసింది. ఉద్గారాలను భారీగా విడుదల చేస్తూ హిమాలయ దేశమైన నేపాల్‌లో జరిగిన వాతావరణ వినాశనానికి కారణమైన ఈ దేశాలు.. విలయానికి నైతిక బాధ్యత వహించాలని నేపాల్ పేర్కొంది. వాతావరణ సంక్షోభానికి, కాలుష్యానికి తమ వంతు పాత్ర చాలా తక్కువగా ఉందని, అలాంటప్పుడు దానివల్ల సంభవించే విపత్తుల ఆర్థిక భారాన్ని మోయాలని ఆశించరాదని నేపాల్ విదేశాంగ శాఖ మంత్రి శిశిర్ ఖనాల్ పేర్కొన్నారు. చారిత్రకపరంగా గ్రీన్‌హౌస్ వాయు ఉద్గారాలలో అమెరికా చాలా పెద్దవాటాను కలిగి ఉందని నేపాల్ పేర్కొంది.

## చిత్రపటంపై నలుపు రంగు చల్లడం కాంగ్రెస్ విధానానికి నిదర్శనం: బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు చిలుముల శ్రీకృష్ణ దేవరాయలు

**(రాంపెల్లి చంద్రశేఖర్ ప్రజాతీర్పు తాండూర్ మండలం రిపోర్టర్) సెప్టెంబర్ 2**



తాండూర్ : రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రజాస్వామ్య విలువలను ఖూనీ చేస్తోందని బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు చిలుముల శ్రీకృష్ణ దేవరాయలు ఆరోపించారు. బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర శాఖ పిలుపు మేరకు తాండూర్ మండలం మాదారంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద రేవంత్‌రెడ్డి ఫొటోతో కూడిన ప్లకార్డులతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణ దేవరాయలు మాట్లాడుతూ.. కాంగ్రెస్ కార్యకర్తలు రాష్ట్ర కార్యాలయంపై, సంత్ రవిదాస్ మహారాజ్ చిత్రపటంపై నల్లరంగు చల్లి అవమానించారన్న ఆరోపణలు ఉన్నాయని, ఇది ఎస్సీ సమాజం మనోభావాలను దెబ్బతీసే చర్యగా పేర్కొన్నారు. రాజకీయ భేదాలు ఉండవచ్చని, అయితే మహనీయుల చిత్రాలను అవమానించడం ఏమాత్రం సమర్థనీయం కాదన్నారు. ఈ ఘటనపై పోలీసులు నిష్పక్షపాతంగా దర్యాప్తు చేసి బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

### ఎస్సీ డిక్లరేషన్‌పై శ్వేతపత్రం విడుదల చేయాలి

ఎన్నికల సమయంలో ఎస్సీ సమాజానికి ఇచ్చిన హామీలను ప్రభుత్వం గుర్తు చేసుకోవాలని ఆయన అన్నారు. ఎస్సీ డిక్లరేషన్‌లో ప్రకటించిన ప్రతి హామీపై శ్వేతపత్రం విడుదల చేసి, ఏ హామీ అమలైంది, ఏది అమలు కాలేదు, ఎంత నిధులు కేటాయించారు, ఎంత ఖర్చు చేశారు అనే వివరాలను ప్రజల ముందుంచాలని డిమాండ్ చేశారు. విద్య, ఉద్యోగాలు, గృహాలు, భూమి, ఆర్థిక సాధికారత, సంక్షేమ పథకాల విషయంలో ఎస్సీలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరారు. ఎస్సీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని, బకాయిల కారణంగా విద్యార్థుల చదువులు నిలిచిపోయే పరిస్థితి రాకూడదని అన్నారు.

### ఆత్మగౌరవం కోసం ప్రజాస్వామ్య పోరాటం

సంత్ రవిదాస్ మహారాజ్‌ను అవమానించడం అంటే ఆయన చూపిన సమానత్వ మార్గాన్ని అవమానించడమేనని శ్రీకృష్ణ దేవరాయలు అన్నారు. చిత్రపటాన్ని అవమానించిన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం ప్రకారం కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎస్సీ సమాజం ఎవరి దయాదాక్షిణ్యాలపై ఆధారపడదని, రాజ్యాంగం కల్పించిన హక్కులు, ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలే తమ ప్రధాన డిమాండ్ అని స్పష్టం చేశారు. హామీల అమలుకు స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికతో పాటు కాలపరిమితిని ప్రకటించాలని కోరారు. ఎస్సీ సమాజానికి న్యాయం జరిగే వరకు ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు దూడపాక భరత్‌కుమార్, బీజేపీ జిల్లా కార్యదర్శి రామగౌని మహిధర్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి పుట్ట కుమార్, మండల కార్యదర్శి గాదె రాజేశం, మండల నాయకులు ఆవుల చందు, ఆనంద్, త్రినాథ్, ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్ వర్ధంతికి 56వ డివిజన్‌లో ఘన నివాళి.. అన్నదాన కార్యక్రమం

**కరీంనగర్, సెప్టెంబర్ 2: ఇమ్రాన్ జోహ్రి - ప్రజా తీర్పు**



దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా కరీంనగర్ నగరంలోని 56వ డివిజన్‌లో అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ అభిమాని, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నల్ల సురేష్, 56వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు జాగిరి సాగర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమానికి డీసీసీ కార్పొరేషన్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్యుల అంజన్ కుమార్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రిగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి అమలు చేసిన ప్రజా సంక్షేమ పథకాలు, పేద ప్రజల కోసం చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ప్రజల అభివృద్ధి కోసం వైఎస్సార్ చూపిన మార్గంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ముందుకు సాగాలని సూచించారు.. వైఎస్సార్ వర్ధంతిని పురస్కరించుకొని ప్రజలకు అన్నదానం చేయడం ద్వారా ఆయనకు ఘన నివాళి అర్పిస్తున్నామని నల్ల సురేష్, జాగిరి సాగర్ గౌడ్ తెలిపారు. ప్రజా సేవే వైఎస్సార్‌కు నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్పొరేటర్ పాడిశెట్టి భూమన్న, అర్బన్ బ్యాంక్ డైరెక్టర్లు రేగొండ సందీప్, మార్కరాజు, కాంగ్రెస్ అధికార ప్రతినిధి ఆమీర్, మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇమ్రాన్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కిమ్ ఫర్హాద్, యూత్ కాంగ్రెస్ టౌన్ వైస్ ప్రెసిడెంట్ బుర్ర రాహుల్ గౌడ్తో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, డివిజన్ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## సమాజ సేవలో 'ఎడుఫే-సేతు': విద్యార్థులకు డిజిటల్ విద్య

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 2 (ప్రజాతీర్పు)**

దివ్యాంగులకు చేయూత విద్య, సాధికారత, సామాజిక సంక్షేమ రంగాల్లో సేవలను అందించాలనే లక్ష్యంతో అంజలి పీచార తన స్వచ్ఛంద సేవకుల బృందంతో కలిసి నడిపిస్తున్న 'సేతు' కార్యక్రమం ద్వారా ఎడుఫే ముందుకు సాగుతోంది. 'సేతు' అంటే వారధి. ఆ పేరుకు తగ్గట్టుగానే సహాయం అవసరమైన వ్యక్తులు, విద్యాసంస్థలను సహాయం చేయాలనుకునే దాతలు, శ్రేయోభిలాషులతో అనుసంధానించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం.

### అవసరమైన విద్యార్థులకు డిజిటల్ విద్య

గత కొన్నేళ్లుగా 'సేతు' ప్రాజెక్ట్ కింద అనేక శిశు మందిర్ పాఠశాలల్లో కంప్యూటర్ ల్యాబ్‌లను ఏర్పాటు చేస్తూ విద్యార్థులకు డిజిటల్ విద్యను చేరువ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా హైదరాబాద్ సమీపంలోని దిండిగుల్ ప్రాంతంలోని ఒక పాఠశాలకు కంప్యూటర్లు, సంబంధిత పరికరాలను అందించి విద్యార్థులకు డిజిటల్ లెర్నింగ్ అవకాశాలను పెంచారు. ఇటీవల అంజలి ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలలకు కూడా విస్తరించారు. ఇందులో భాగంగా లిలిసిద్దిపేట జిల్లా చిన్నగుమ్మడవెల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఆధునిక కంప్యూటర్ ల్యాబ్‌ను ఏర్పాటు చేయడంతో పాటు ల్యాప్‌టాప్‌లను అందించారు. అవసరమైన మరికొన్ని పాఠశాలలకు కూడా ఈ కార్యక్రమాన్ని విస్తరిస్తున్నారు. పాఠశాలల్లోనే సాంకేతిక వనరులను అందుబాటులోకి తీసుకురావడం ద్వారా విద్యార్థుల మధ్య ఉన్న డిజిటల్ అవకాశాల అంతరాన్ని తగ్గించేందుకు సేతు కృషి చేస్తోంది.

### దివ్యాంగులకు కృత్రిమ అవయవాలతో చేయూత

సేతు సేవలు విద్యారంగానికే పరిమితం కావడం లేదు. భారత్ వికాస్ పరిషత్ చారిటబుల్ ట్రస్ట్, హైదరాబాద్ సహకారంతో శారీరక వైకల్యం ఉన్నవారికి కృత్రిమ అవయవాలు అందించే కార్యక్రమానికి కూడా సేతు మద్దతు అందిస్తోంది. ఈ భాగస్వామ్యం ద్వారా దాతల సహాయాన్ని అవసరమైన లబ్ధిదారులకు సమర్థవంతంగా చేరవేయగలుగుతున్నారు. కృత్రిమ అవయవాలు లబ్ధిదారులకు కదలికతో పాటు స్వావలంబన, ఆత్మవిశ్వాసం, రోజువారీ జీవితంలో మరింత స్వతంత్రతను అందించగలవు.

### అంజలి అవుట్ రీచ్‌కు అట్లాంటా వైద్యుల స్పందన

సేతు కార్యక్రమాల విస్తరణలో అంజలి స్వయంగా చేపట్టిన అవుట్‌రీచ్ కీలక పాత్ర పోషిస్తోంది. కార్యక్రమాలు, లబ్ధిదారుల అవసరాలు, విరాళాలు ఎలా ఉపయోగపడతాయనే విషయాలను వివరిస్తూ ఆమె రూపొందించిన వీడియో సందేశాలువిస్తృతంగా చేరాయి. ఈ ప్రయత్నాలకు అమెరికాలోని అట్లాంటాకు చెందిన వైద్యుల నుంచి మంచి స్పందన లభించి, పలువురు సేతు కార్యక్రమాలకు ఆర్థిక సహాయం అందించారు.




## సీనియర్ అడ్వకేట్ కిషోర్ మృతికి కోరుట్ల బార్ అసోసియేషన్ సంతాపం

**కోరుట్ల, సెప్టెంబర్ 2 ప్రజాతీర్పు**

ఆదివారం సీనియర్ అడ్వకేట్ చాప కిషోర్ అకాల మృతి పట్ల కోరుట్ల బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం సంతాప కార్యక్రమం నిర్వహించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు, జనరల్ సెక్రటరీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కిషోర్ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా జూనియర్ సివిల్ జడ్జి కసుల పావని పాల్గొని నివాళులర్పించారు.అనంతరం న్యాయవాదులు రెండు నిమిషాలు మౌనం పాటించి మృతుని ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులతో పాటు సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.



# ఇల్లందులో ఘనంగా శ్రావణ బోనాల వేడుక

**భద్రాది కొత్తగూడెం సెప్టెంబర్ 02 (ప్రజాతీర్పు)**

పట్టణంలోని 19వ వార్డు కొత్త బస్టాండ్ ఏరియా దాసరి గడ్డల్లో శ్రావణ బోనాల వేడుక ఘనంగా జరిగింది. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు శివాజీ ఆధ్వర్యంలో ఈ వేడుకను అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ వేడుకకు ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్ పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర హాజరయ్యారు. ఇల్లందు మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గాలిపల్లి స్వరూప కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలు సంప్రదాయ బోనాలతో అమ్మవారికి బోనం సమర్పించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని చైర్ పర్సన్ కిరణ్ మిత్ర అన్నారు. మహిళలు ఇలాంటి పండుగల ద్వారా ఐక్యతను చాటుతున్నారని ఆమె కొనియాడారు. గాలిపల్లి స్వరూప మాట్లాడుతూ బోనాల పండుగ మహిళలకు ఎంతో పవిత్రమైనదని అన్నారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. శివాజీ మాట్లాడుతూ ప్రతి ఏటా ఇదే విధంగా బోనాల వేడుకను ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి స్థానిక నాయకులు, మహిళలు, యువకులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. డప్పు చప్పుళ్లు, భక్తి పాటలతో ప్రాంతమంతా కోలాహలంగా మారింది.



# లీడ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఎప్‌సెట్, ఐఐటీ పుస్తకాల అందజేత

**నర్సంపేట టౌన్ సెప్టెంబర్ 2 ప్రజా తీర్పు ప్రతినిధి**

బుధరావుపేట: విద్యార్థుల ఉన్నత విద్యాభ్యాసానికి, పోటీ పరీక్షల సన్నద్ధతకు అవసరమైన పుస్తకాలను అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశంతో లీడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామీణ గ్రంథాలయాల వ్యవస్థాపకులు, ఉపాధ్యాయుడు కాసుల రవికుమార్ బుధరావుపేట తెలంగాణ మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కాలేజీకి ఎప్‌సెట్ మరియు ఐఐటీ పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ పెర్క సునీత ఉపాధ్యాయుడు కాసుల రవికుమార్‌ను అభినందించారు. విద్యార్థుల భవిష్యత్తుకు ఉపయోగపడే విలువైన పుస్తకాలను అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. విద్యార్థులు ఈ పుస్తకాలను సద్వినియోగం చేసుకొని ఎప్‌సెట్, ఐఐటీ వంటి పోటీ పరీక్షలకు సమర్థవంతంగా సిద్ధం కావాలని సూచించారు. విద్యార్థులకు అవసరమైన పుస్తకాలను అందుబాటులోకి తీసుకురావడంతో వారి పఠనాసక్తి, పోటీ పరీక్షలపై అవగాహన మరింత పెరుగుతుందని కాసుల రవికుమార్ తెలిపారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్యా వనరులు అందించడమే లీడ్ గ్రామీణ గ్రంథాలయాల ప్రధాన లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల గ్రంథాలయ ఇన్‌చార్జ్ విష్ణువర్ధన్, ఉపాధ్యాయులు శ్రీధర్, రాజేందర్, ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు జిల్లాలో గుర్తించిన బ్లాక్ స్పాట్స్ ల వద్ద తగు రక్షణాత్మక చర్యలు తీసుకోవాలి

- జిల్లా కలెక్టర్ కే హైమావతి

**సిద్దిపేట, సెప్టెంబర్ 2 (ప్రజా తీర్పు)**

బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి రోడ్డు భద్రత కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ సంవత్సరం ఆగస్టు మాసం వరకు జిల్లా వ్యాప్తంగా 210 ప్రమాదాలు జరిగి 228 మంది వరకు మరణాలు సంభవించాయని అన్నారు. ప్రమాద బాధిత కుటుంబాలను చూస్తే చాలా బాధ కలుగుతుందని జిల్లాలో రహదారి ప్రమాదాల నివారణకు సంబంధిత శాఖలు సంయుక్తంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ముఖ్యంగా రాజీవ్ రహదారిపై వంటిమామిడి నుండి తోటపల్లి వరకు అధికంగా ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. ప్రమాదాల నివారణకు పోలీస్ శాఖ వారు సూచించిన 28 ప్రధాన బ్లాక్ స్పాట్ లు అయినా వంటిమామిడి, ములుగు, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ గజ్వేల్, రిమ్మనగూడ, కుకునూరుపల్లి, కొడకండ్ల, కొమరవెల్లి ఎక్స్ రోడ్, చేర్యాల ఎక్స్ రోడ్, దుద్దేడ, రంగదాంపల్లి చౌరస్తా, రంగీలా దాబా, శనిగరం ఎక్స్ రోడ్, ధర్మారం ఎక్స్ రోడ్, అంబర్పేట్ భూంపల్లి, పందిళ్ళ తదితర ప్రాంతాలలో హెచ్ కె ఆర్ రోడ్ వేస్ వారితో కలిసి ప్రమాదాయ హెచ్చరికల బోర్డులు ఏర్పాటు చేయాలని, అవసరమైన ప్రాంతాల్లో బ్లింకర్స్, డంబుల్ స్టిక్స్, ఏర్పాటు చేయాలని, రోడ్డు పక్కన ఉండే ప్రమాదకరమైన బావుల వద్ద రక్షణ చర్యలు తీసుకోవాలని అన్నారు. దుద్దెడలో రోడ్డు కిరువైపులా ఐరన్ గ్రిల్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. పోలీస్ శాఖ వారు రెగ్యులర్గా డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించాలన్నారు. కలెక్టరేట్ ముందు ఉద్యోగుల కోసం కచ్చితంగా ఆర్టీసీ బస్సులను నిలపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి, పోలీస్, వైద్యారోగ్య శాఖ, ఎక్సైజ్, నేషనల్ హైవే, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తమిళనాడు ఆలయాల్లో స్మార్ట్‌ఫోన్లపై నిషేధం

తమిళనాడులోని దేవాలయాలలో స్మార్ట్‌ఫోన్లపై నిషేధం అమల్లోకి వచ్చింది. అయితే కెమెరా లేని ఫోన్లను మాత్రం అనుమతించనున్నారు. ఆలయాల లోపల పలువురు భక్తులు.. దేవతా మూర్తులు, విగ్రహాలను ఫొటోలు తీయడం, వీడియోలు రికార్డ్ చేయడం వంటి ఘటనలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రభుత్వం ఈ ఆంక్షలు విధించింది. రాష్ట్రవ్యాప్తంగా హిందూ ధర్మాదాయశాఖ ఆధ్వర్యంలో నడిచే 52 ప్రధాన దేవాలయాల్లో స్మార్ట్‌ఫోన్లపై నిషేధం మంగళవారం నుంచి అమల్లోకి వచ్చింది. తిరువణ్ణామలైలోని అరుణాచలేశ్వర ఆలయంతో పాటు ప్రముఖ దేవాలయాల వద్ద భక్తుల కోసం ప్రత్యేకంగా మొబైల్ ఫోన్ డిపాజిట్ కౌంటర్లను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా హెచ్‌ఆర్ అండ్ సీఈ శాఖ మంత్రి రమేష్ మాట్లాడుతూ కేవలం కెమెరాలేని సాధారణ ఫోన్లను మాత్రమే ఆలయాల లోపలికి అనుమతిస్తారని స్పష్టం చేశారు.

# జర్నలిస్టుల హక్కుల కోసం నిరంతర పోరాటం

- టీయూడబ్ల్యూజే హెచ్--143తోనే సాధ్యం
- తెలంగాణ ఉద్యమం నుంచి జర్నలిస్టుల సంక్షేమం వరకు సంఘం కీలక పాత్ర
- త్వరలో నియోజకవర్గ, జిల్లా కమిటీల పూర్తి స్థాయిలో ఏర్పాటు.. రాష్ట్ర మహాసభకు సన్నాహాలు
- సుమారు 50 మంది జర్నలిస్టులకు సభ్యత్వాలు అందజేత

**పటాన్ చేరు, సెప్టెంబరు 2 ప్రజాతీర్పు ప్రతినిధి**



జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం పోరాడుతున్న ఏకైక జర్నలిస్టు సంఘం టీయూడబ్ల్యూజే హెచ్--143 అని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతి సాగర్ అన్నారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో ప్రజల పక్షాన నిలిచి పోరాడిన జర్నలిస్టుల సంఘం టీయూడబ్ల్యూజే హెచ్--143 అని పేర్కొన్నారు. బుధవారం పటాన్‌చెరు నియోజకవర్గ జర్నలిస్టుల ఆధ్వర్యంలో నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు

## ఉద్యమంలో కీలక పాత్ర

తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం ఉధృతంగా సాగుతున్న సమయంలో జర్నలిస్టులు ప్రజల ఆకాంక్షలను ఎప్పటికప్పుడు సమాజం ముందుకు తీసుకెళ్లారని మారుతి సాగర్ తెలిపారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో జర్నలిస్టుల హక్కులు, ప్రజల సమస్యలపై సంఘం నిరంతరం పోరాటం చేసిందన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావడంలో టీయూడబ్ల్యూజే హెచ్--143 కీలక పాత్ర పోషించిందని చెప్పారు

## రూ.42 కోట్ల నిధి ఏర్పాటు

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం జర్నలిస్టుల సంక్షేమం కోసం అప్పటి ప్రభుత్వంతో చర్చలు జరిపి రూ.42 కోట్ల నిధిని ఏర్పాటు చేయించడంలో సంఘం ముఖ్యపాత్ర పోషించిందన్నారు. టీయూడబ్ల్యూజే హెచ్--143 ఆధ్వర్యంలో, అల్లం నారాయణ నాయకత్వంలో సాధించిన ఈ ఘనత తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమ చరిత్రలో కీలక మైలురాయిగా నిలిచిందని పేర్కొన్నారు. జర్నలిస్టులకు సంక్షేమ పథకాలు, వృత్తిపరమైన భద్రత, హక్కుల పరిరక్షణ కోసం సంఘం నిరంతరం కృషి చేస్తోందన్నారు

## అక్రిడిటేషన్లపై పోరాటం

ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని మారుతి సాగర్ ఆరోపించారు. ముఖ్యంగా అక్రిడిటేషన్ కార్డుల విషయంలో ప్రభుత్వం తీసుకొచ్చిన నిబంధనలు వర్కింగ్ జర్నలిస్టులకు ఇబ్బందులు కలిగించేలా ఉన్నాయని అన్నారు. ఈ విషయంలో టీయూడబ్ల్యూజే హెచ్--143 ప్రారంభంలోనే స్పందించి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చిందన్నారు. ఫలితంగా వర్కింగ్ జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు అందేలా కృషి చేశామని తెలిపారు

## హక్కుల కోసం ఉద్యమిస్తాం

రాష్ట్రంలో జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ కోసం టీయూడబ్ల్యూజే హెచ్--143 నిరంతరం ఉద్యమిస్తుందని మారుతి సాగర్ స్పష్టం చేశారు. జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, వాటి పరిష్కారం కోసం అవసరమైన అన్ని వేదికలపై పోరాటం చేస్తామని అన్నారు. జర్నలిస్టులు సంఘటితంగా ఉంటేనే తమ హక్కులను సాధించుకోగలరని, అందుకే ప్రతి జర్నలిస్టు సంఘ సభ్యత్వం తీసుకుని సంఘ బలోపేతానికి సహకరించాలని పిలుపునిచ్చారు

## త్వరలో రాష్ట్ర మహాసభ

రాష్ట్రవ్యాప్తంగా నియోజకవర్గ, జిల్లా స్థాయి కమిటీలను త్వరలో పూర్తిస్థాయిలో ఏర్పాటు చేస్తామని మారుతి సాగర్ తెలిపారు. అన్ని ప్రాంతాల్లో సంఘాన్ని మరింత బలోపేతం చేసిన అనంతరం రాష్ట్రస్థాయి మహాసభను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. జర్నలిస్టుల సమస్యలను సమగ్రంగా చర్చించి భవిష్యత్ కార్యాచరణను రూపొందిస్తామని వెల్లడించారు.

అనంతరం పటాన్‌చెరు నియోజకవర్గానికి చెందిన జర్నలిస్టులకు సభ్యత్వాలను అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి యోగానంద్, ఎలక్ట్రాన్ మీడియా రాష్ట్ర అధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి యాదగిరిగౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శ్రీధర్, జాతీయ కౌన్సిల్ సభ్యులు తిరుపతినాయక్, భాస్కర్, జిల్లా ప్రతినిధులు వేణు, పరశురాం, రాజు, నగేష్, రాము తదితరులు పాల్గొన్నారు. పటాన్‌చెరు నియోజకవర్గానికి చెందిన పలువురు జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.




# 1000 రోజులు గడిచినా హామీలే మిగిలాయి: కాంగ్రెస్‌పై మల్లారెడ్డి ఆగ్రహం"

- 420 హామీల అమలులో కాంగ్రెస్ విఫలం: మల్లారెడ్డి.
- జక్కా వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో 420 మీటర్ల భారీ ఫ్లెక్సీతో ర్యాలీ

**మేడిపల్లి, సెప్టెంబర్ 2. ( ప్రజాతీర్పు)**

పీర్జాదిగూడ: కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తవుతున్న సందర్భంగా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని ఎమ్మెల్యే చామకూర మల్లా రెడ్డి ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తవుతున్న సందర్భంగా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని ఎమ్మెల్యే చామకూర మల్లా రెడ్డి ఆరోపించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో పీర్జాదిగూడలో జరిగిన కార్యక్రమానికి మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారయ్యి తనదైన స్టైల్లో స్టెప్పులు వేస్తూ కార్యకార్తలను ఉర్రూతలూగించాయి.. ఈ సందర్భంగా కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలను ప్రజలకు గుర్తు చేస్తూ 420 మీటర్ల భారీ ఫ్లెక్సీతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం అమలు కాని హామీలను వివరిస్తూ బాకీ కార్డులు, కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు. మల్లారెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయలేదని విమర్శించారు. తాగునీరు, విద్యుత్ వంటి కనీస అవసరాల విషయంలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రశ్నిస్తామని తెలిపారు. జక్క వెంకట్ రెడ్డి మాట్లాడుతూ 420 హామీల అమలు పరిస్థితిని ప్రజలకు వివరించడమే కార్యక్రమం ఉద్దేశమన్నారు. రాబోయే ఏడు రోజుల పాటు రోజుకొక నిరసన కార్యక్రమం చేపట్టి ప్రభుత్వంపై పోరాటాన్ని ఉధృతం చేస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి, దొంతిరి హరిశంకర్ రెడ్డి, కొల్తూరి మహేష్, మధుసూదన్ రెడ్డి, కౌడే పోచయ్య, నిర్మల, ఏనుగు మనోరంజన్ రెడ్డి, ప్రభు, జావీద్ ఖాన్, శ్యామల శ్రీనివాస్, ఆకుల సత్యనారాయణతో పాటు డివిజన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# నర్సంపేటలో ఎన్ హెచ్ ఆర్ సి (ఎన్జీవో) ఆధ్వర్యంలో గుండు బాబ్జీ పుట్టిన రోజు వేడుకలు

## శుభాకాంక్షలు తెలిపిన చైర్మన్ డ్యాగల శ్రీనివాస్

**నర్సంపేట టౌన్ సెప్టెంబర్ 2 ప్రజా తీర్పు ప్రతినిధి**

నేషనల్ హ్యూమన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ (ఎన్జీవో) ఆధ్వర్యంలో నర్సంపేట పట్టణంలో వరంగల్ జిల్లా కౌన్సిల్ మెంబర్ గుండు నాగ వెంకట వర ప్రసాద్ (బాబ్జీ) 50వ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ పుట్టినరోజు వేడుకలుకు ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ మరియు వరంగల్ జిల్లా చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ హాజరై కేకు కట్ చేసిన అనంతరం ఇటువంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కొరుకుంటున్నానని బాబ్జీ కి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైస్ చైర్మన్ భేతి భాస్కర్, జిల్లా కౌన్సిల్ మెంబర్ మద్దెల శ్యామ్ కుమార్, నర్సంపేట పట్టణ వైస్ ప్రెసిడెంట్ నూనె రంజిత్ కుమార్, నర్సంపేట పట్టణ పట్టణ సెక్రటరీ గాండ్ల శ్రీనివాస్, రాసమల్ల రమేష్, వడిచర్ల రమేష్, నానబోయిన అజయ్ కుమార్, తల్ల సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వై.ఎస్.ఆర్ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన వెంకటేష్ గౌడ్

**ఆల్విన్ కాలనీ,సెప్టెంబర్ 02(ప్రజాతీర్పు)**



పేదల పెన్నిధి, అభివృద్ధి ప్రదాత, జన హృదయాల్లో చెరగని ముద్రవేసి దివికెగిసిన ప్రియతమ నేత స్వర్గీయ డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి వర్ధంతి సందర్భంగా ఉమ్మడి ఆల్విన్ కాలనీ డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ వారి కార్యాలయంలో వై.ఎస్.ఆర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వర్గీయ రాజేశేఖర్ రెడ్డి బడుగు బలహీన వర్గాల కోసం ఎనలేని కృషి చేశారని, ఫీజు రియంబర్స్మెంట్, జలయజ్ఞం, ఆరోగ్యశ్రీ, రచ్చబండ లాంటి ఎన్నో కార్యక్రమాలు తీసుకొచ్చి ప్రతి పేదవాడి గుండెలో ఆయన బ్రతికే ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సమ్మారెడ్డి, శివరాజ్ గౌడ్, గోపాల్, పోశెట్టిగౌడ్, పాండుగౌడ్, షౌకత్ అలీ మున్నా, లింగం, సుధాకర్, శ్యామ్, ఇస్మాయిల్, ఖలీమ్, ఖాజా, గౌస్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనలో సంక్షేమ సంక్షోభంలో పడింది

- 33 నెలల ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో అభివృద్ధి అటకేక్కి పోయింది..

**సిద్దిపేట సెప్టెంబర్ 2 (ప్రజా తీర్పు )**




కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలన వైపల్యాలు, 420 మోసాల పై భారీ బ్యానర్ ప్రదర్శన చేసిన సిద్దిపేట నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు... కాంగ్రెస్ ప్రభుత్వం లో ప్రజా సంక్షేమం సంక్షోభం పడిందని కాంగ్రెస్ 420 మోసాల పై సిద్దిపేట పాత బస్టాండ్ వద్ద భారీ బ్యానర్ ను బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు ప్రదర్శించారు.. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు వంద రోజుల్లో ఆరు గ్యారంటీ లు అమలు చేస్తామని ప్రగల్బాలు పలికి అధికారం లోకి రాగానే... 100 రోజులు కాదు నేటికీ వెయ్యి రోజులు అవుతున్న ఈ ప్రభుత్వం ఆరు గ్యారంటీ లు అమలు చేయలేదని అన్నారు.. ఆరు గ్యారంటీ లకు కాంగ్రెస్ ప్రభుత్వం మంగళం పాడిందని చెప్పారు.. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం లో ఒక ముఖ్య మంత్రి గా రేవంత్ రెడ్డి వెయ్యి రోజుల పాలన లో బూతులు.. భూ కబ్జాలు నేర్పి రాష్ట్రాన్ని అవమాన పరిచే విధంగా చేసాడన్నారు... కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలన లో ప్రజా సంక్షేమ సంక్షోభం లో పడేసింది ఈ కాంగ్రెస్ ప్రభుత్వమని చెప్పారు.. 33 నెలల ఈ కాంగ్రెస్ ప్రభుత్వం లో అభివృద్ధి ని అటకేక్కేల చేసిందని, రాష్ట్రాన్ని అవినీతి మాయంగా మార్చిందన్నారు... వ్యవసాయం విలవిలాడుతుందని రైతు బ్రతుకు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అగమ్య గొచరంగా అయోమయం చేసిందని ఆవేదన వ్యక్తం చేసారు.. ఆరు గ్యారంటీ లకు కాంగ్రెస్ మంగళం పాడిందని 24గంటల ఉచిత కరెంట్ ఉత్తదే చేసిందని అందుకే ఈ కాంగ్రెస్ ప్రభుత్వం కు ప్రజలు గుణపాఠం చెప్పేల కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలన వైపల్యాలు, 420 మోసాల పై భారీ బ్యానర్ ప్రదర్శన చేసి ప్రజల కు తెలిసేలా ప్రదర్శన చేసామన్నారు..

# 420 హామీలు ఎక్కడ? - 420 మీటర్ల భారీ ఫ్లెక్సీతో బీ ఆర్ ఎస్ గర్జన

- బోడుప్పల్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు మంద సంజీవరెడ్డి ఆధ్వర్యంలో..
- 420 మీటర్ల భారీ ఫ్లెక్సీ తో ర్యాలీ..

**మేడిపల్లి, సెప్టెంబర్ 2. ( ప్రజాతీర్పు)**



బోడుప్పల్: ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల అమలుపై ప్రశ్నలు లేవనెత్తుతూ బీఆర్ఎస్ పార్టీ వినూత్న నిరసనకు దిగింది. బోడుప్పల్‌లో బీఆర్ఎస్ నాయకుడు మంద సంజీవరెడ్డి ఆధ్వర్యంలో 420 మీటర్ల భారీ ఫ్లెక్సీతో నిర్వహించిన ర్యాలీ రాజకీయంగా చర్చనీయాంశమైంది. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 420 హామీలను గుర్తుచేస్తూ, అదే సంఖ్యకు ప్రతీకగా 420 మీటర్ల ఫ్లెక్సీని ప్రదర్శించడం ద్వారా బీఆర్ఎస్ నాయకులు తమ నిరసనను ఘాటుగా వ్యక్తపరిచారు. బోడుప్పల్ ప్రధాన రహదారుల మీదుగా సాగిన ఈ ర్యాలీలో పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సంజీవరెడ్డి తీవ్ర స్థాయిలో కాంగ్రెస్‌పై విరుచుకుపడ్డారు. అమలు చేయలేని హామీలతో ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, మూడు సంవత్సరాలు పూర్తవుతున్నా ఒక్క హామీని కూడా పూర్తిస్థాయిలో అమలు చేయలేదని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం ప్రభుత్వ బాధ్యత అని, వెంటనే అన్ని హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే రాబోయే ఎన్నికల్లో ప్రజలే కాంగ్రెస్‌కు గట్టి గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో మాజీ మేయర్ శ్యామల బుచ్చిరెడ్డి, కొత్త లక్ష్మీ రవి గౌడ్, మీసాల కృష్ణ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, ప్రతినిధులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



## బడుగు, బలహీన వర్గాల గుండెల్లో చిరస్మరణీయుడు వైయస్సార్

- వెల్గటూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాటిపర్తి శైలేందర్ రెడ్డి

**( ఎలుక భగవాన్ యాదవ్, ప్రజాతీర్పు, ఎండపల్లి)సెప్టెంబర్02 :**

దివంగత ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి బడుగు,బలహీన వర్గాల గుండెల్లో చిరస్మరణీయుడని జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, పిసిసి డెలిగేట్ తాటిపర్తి శైలేందర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం వైయస్సార్ వర్ధంతి సందర్భంగా వెల్గటూర్ మండలం లోని అంబేద్కర్ చౌరస్తా వద్ద శైలేందర్ రెడ్డి ఆధ్వర్యంలో వైయస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తాటిపర్తి శైలేందర్ రెడ్డి మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి పేదలు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేశారని అన్నారు. ముఖ్యంగా పేద విద్యార్థుల కోసం ఫీజు రీయింబర్స్‌మెంట్, పేద ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందించేందుకు ఆరోగ్యశ్రీ వంటి చారిత్రాత్మక కార్యక్రమాలను ప్రవేశపెట్టి లక్షలాది కుటుంబాలకు అండగా నిలిచారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఇంచార్జ్ చైర్మన్ గోల్ల తిరుపతి, ఆయా గ్రామాల సర్పంచ్ లు తిరుపతి, సంగీత, ప్రవీణ్, లక్ష్మి, పోచమల్లు, కుమ్మరి మల్లేశ్వరి, ఎల్లయ్య, మాజీ సర్పంచ్ మురళి గౌడ్, బొప్ప తిరుపతి, మాజీ ఎంపీటీసీ రంగు తిరుపతి, ఆలయ కమిటీ చైర్మన్ రమేష్, నాయకులు గుండాటి సందీప్ రెడ్డి, సముద్రాల రమేష్ గుప్తా, బందెల ఉదయ్ గౌడ్, మెరుగు నరేష్, హరీష్, సప్ప లింగయ్య, ప్రవీణ్, రాపాక కోటయ్య, మన్నే జితేందర్, ఓరుగంటి రాజయ్య, అజయ్, దావుల శశి, నర్సయ్య, ఆశయ్య దుర్గయ్య, అజయ్, జనార్ధన్, నారాయణ, నేరెళ్ల బుచ్చయ్య, రూపేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### మాసాయిపేట్ మండల కేంద్రంలో శుక్రవారం కాంగ్రెస్1000 రోజుల పాలనాను నిరసిస్తూ భారీ బహిరంగ సభ

**( వంజరపు ఎల్లం ప్రజాతీర్పు ప్రతినిధి మాసాయిపేట్ ) సెప్టెంబర్ 2.**



మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గంలో మాసాయిపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ వెయ్యి రోజుల పాలన నిరసిస్తూ భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నారు. బిఆర్ఎస్ పార్టీ కేసిర్ పై వ్యక్తిగత దూషణలు చేయకుండా హామీల అమలుపై దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి రేవంత్రెడ్డికి బిఆర్ఎస్ మాసాయిపేట మండలం అధ్యక్షుడు చిన్న చౌదరి మధుసూదన్ రెడ్డి తెలిపారు. శుక్రవారం నాడు మాసాయిపేట మండల కేంద్రంలో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం సెప్టెంబర్ 4 నాడు జరిగే నిరసన కార్యక్రమం విజయవంతం చేయాలని బి ఆర్ ఎస్ నాయకులకు కార్యకర్తలు అలాగే ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని మాసాయిపేట మండల టిఆర్ఎస్ అధ్యక్షుడు చిన్న చౌదరి మధుసూదన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర నాయకులు దేశపతి శ్రీనివాస్, హరీష్ రావు ముఖ్య నాయకులు పాల్గొంటారని తెలిపారు.



### వ్యవసాయ బావిలోకి దూసుకెళ్లిన ఆర్టీసీ బస్సు!

ప్రయాణికులకు తప్పిన పెను ప్రమాదం

**హుస్నాబాద్ సెప్టెంబర్ 02 రవీందర్ ప్రజా తీర్పు**

హుస్నాబాద్ నుండి కరీంనగర్ వైపు ఏపీ 29 ఓ 24 26 నంబర్ గల ఆర్టిసి బస్సు మహిళలకు ఉచిత ప్రయాణంలో భాగంగా సామర్థ్యానికి నుంచి గురువారం తో బయలుదేరిన ఆర్టీసీ బస్సు మండల పరిధిలోని కొండపూర్ గ్రామంలో కొంతమందిని దించి అక్కడి నుండి బయలుదేరి సుందరగిరి గ్రామ శివారులోకి చేరుకోగానే రహదారి పక్కనే గల కావ టి బక్కయ్య వ్యవసాయ బావిలోకి తీసుకెళ్లింది ఆ సమయంలో బస్సు వేగం తక్కువ ఉండటంతో ప్రయాణికులకు పెను ప్రమాదం తప్పింది నాలుగు వరసల రహదారి నిర్మాణంలో భాగంగా రోడ్డు గుంతలు గుంతలు గా అస్తవ్యస్తంగా ఉండటంతో పాటు ఒక్కసారిగా స్టీరింగ్ రాడు ఊడి పోవటంతో ప్రమాద సంఘటన చోటు చేసుకుంది దీనితో ప్రయాణికులు ఈ ప్రమాదంలో కొందరికి తీవ్ర గాయాలు కాగా మరి కొంతమందికి స్వల్ప గాయాలు అయ్యాయి ఈ ప్రమాద సంఘటన జరగగానే బస్సు డ్రైవర్ నియంత్రణ కోల్పోయాడు బస్సు ప్రమాద విషయాన్ని తెలుసుకున్న గ్రామ ప్రజలు సంఘటన స్థలానికి చేరుకొని బస్సులో నుండి ప్రయాణికులను బయటకు తీసి ఊపిరి పీల్చుకున్నారు ఈ విషయాన్ని తెలుసుకున్న బస్సు ప్రమాద సమాచారాన్ని అందుకున్న పోలీసులు అలాగే ఆర్టీసీ అధికారులు ఘటన స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు




## గురుకుల బాలిక డిగ్రీ కళాశాలలో పోలీస్ ప్రజా భరోసా కార్యక్రమం

- విజయానికి మధ్యమార్గాలు ఉండవు.. నిరంతరం శ్రమించాలి.
- లక్ష్యంతో శ్రమిస్తే మంచి విజయం వస్తుంది.
- సోషల్ మీడియా ప్రభావంతో యువత ఏకాగ్రత, లక్ష్యాలను కోల్పోతున్నారు.
- అత్యాశతోనే సైబర్ మోసాలు.
- సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహా ఐపీఎస్.

**(అనంతుల శ్రీనివాస్ గౌడ్, ప్రజా తీర్పు సూర్యాపేట జిల్లా ప్రతినిధి) సెప్టెంబర్ 2**

పోలీసు ప్రజా భరోసా కార్యక్రమంలో భాగంగా సూర్యాపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధి బాలేంల గ్రామ సమీపంలో ఉన్న సోషల్ వెల్ఫేర్ గురుకుల బాలికల డిగ్రీ కళాశాల నందు సామాజిక అంశాలు, సైబర్ జాగ్రక్త్ అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్ గారు ముఖ్యఅతిథిగా హాజరై సామాజిక భద్రత, సైబర్ మోసాలకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మహిళా భద్రత, లక్ష్య సాధన, ఉన్నత లక్ష్యాలు మొదలు అంశాల గురించి విద్యార్థులను ఉద్దేశించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ విజయానికి మధ్య మార్గాలు ఉండవని నిరంతర కృషి, సాధన చేస్తూ లక్ష్యంతో శ్రమిస్తే జీవితంలో మంచి విజయాలు వస్తాయని తెలిపారు. గొప్ప గొప్ప లక్ష్యాలు, పెద్ద ఉన్నత లక్ష్యాలను పెట్టుకుని యువత విద్యార్థులు ముందుకు సాగాలని జీవితంలో మంచిగా స్థిరపడాలని అన్నారు. సమాజానికి సేవ చేసే వ్యక్తులుగా ఎదగాలని ఆకాంక్షించారు. సోషల్ మీడియా ప్రభావం వల్ల యువత ఏకాగ్రతను లక్ష్యాలను కోల్పోతున్నారని తెలిపారు. సాంకేతిక సదుపాయం పెరిగిందని, ఇంటర్నెట్ వేగం పెరిగిందని వీటి ద్వారా సోషల్ మీడియాకు ప్రభావితులై చెడు అలవాట్లకు గురి అవుతున్నారని అన్నారు. సాంకేతికత లో మంచి చెడులను గ్రహించి మంచి మార్గంలో నడవాలని సూచించారు. సైబర్ జాగృక్త కార్యక్రమం ద్వారా సైబర్ మోసాల పట్ల ప్రజలను చైతన్యవంతం చేస్తున్నామని తెలిపారు. పూర్వకాలంలో దొంగలు దొంగతనం చేయాలంటే ఇంటికో దుకాణానికో వెళ్లి తాళాలు పగలగొట్టి గోడకు కన్నాలు పెట్టి దొంగతనాలు చేసే వారిని, ప్రస్తుత కాలంలో దొంగ ఎక్కడికి వెళ్లకుండా తెలివిగా సైబర్ మోసాలకు పాల్పడుతున్నారని అన్నారు. సాంకేతిక వినియోగం వల్ల ఇంటర్నెట్ వినియోగం వల్ల బ్యాంకింగ్ వివరాలు సెల్ఫోన్ ద్వారానే నిర్వహిస్తున్నామని దీని ఆసరాగా చేసుకునీ సైబర్ మోసగాళ్లు అత్యాశ చూపుతూ తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభం, బహుమతులు ఉన్నాయంటూ, లోన్స్ ఉన్నాయంటూ, ఆన్లైన్ వ్యాపారం అంటూ ఆశ చూపుతూ, డ్రగ్స్ కేసులో మిమ్మల్ని డిజిటల్ అరెస్ట్ చేస్తున్నామంటూ భయపెడుతూ వ్యక్తిగత వివరాలను బ్యాంక్ ఖాతా వివరాలను సేకరించి సైబర్ మోసాలకు గురి చేస్తూ ఆర్థిక నష్టాన్ని కలిగిస్తున్నారని తెలిపారు. ఇలాంటి వాటి నుండి యువత ప్రజలు విద్యార్థులు జాగ్రత్తగా ఉండాలని అపరిచితులు ఎవరైనా వ్యక్తిగత వివరాలను అడుగుతే ఇవ్వకూడదని తెలిపారు. ఈ విషయాల పట్ల తల్లిదండ్రులను ఇతరులను విద్యార్థులు చైతన్యవంతం చేయాలని అన్నారు. విద్యార్థులు మహిళల రక్షణలో పోలీస్ అక్క కార్యక్రమం ద్వారా పటిష్టంగా పనిచేస్తున్నామని షీ టీమ్స్ భరోసా సెంటర్ సిబ్బంది పని చేస్తున్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్, రూరల్ ఎస్సై అనిల్ రెడ్డి, షీ టీమ్స్ ఎస్సై నీలిమ, పోలీసు సిబ్బంది, కళాశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.




## ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు వైఎస్ రాజశేఖర్ రెడ్డి అందించిన సేవలు చిరస్మరణీయం

- మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి
- ఎస్ ఎస్ సాజిద్ ఖాన్ ఆధ్వర్యంలో ఘనంగా వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలు

**(అనంతుల శ్రీనివాస్ గౌడ్, ప్రజా తీర్పు సూర్యాపేట జిల్లా ప్రతినిధి) సెప్టెంబర్ 2**

సూర్యాపేట: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి అందించిన సేవలు చిరస్మరణీయమని సూర్యాపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని ఖమ్మం క్రాస్ రోడ్ అంబేద్కర్ విగ్రహం వద్ద జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం నాయకులు ఎస్ ఎస్ సాజిద్ ఖాన్ ఆధ్వర్యంలో బుధవారం వైయస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి మాట్లాడారు. జలయజ్ఞ పథకం ద్వారా 46 ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టి రైతులకు రుణ మాఫీ, ఉచిత విద్యుత్, ఆరోగ్య శ్రీ, పెన్షన్, ఫీజు రియంబర్స్మెంట్ వంటి అనేక పథకాలకు అంకురార్పణ చేసిన ఘనత ఆయనకే దక్కిందని కొనియాడారు. వైయస్సార్ ఆశయ సాధనకు కాంగ్రెస్ శ్రేణులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. దివంగత వైయస్సార్, మరో నేత ఆర్ డి ఆర్ కు ఉన్న అన్యోన్యతను గుర్తు చేసుకున్నారు. వీరి మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని అన్నారు. గత ఎన్నో సంవత్సరాలుగా సాజిద్ ఖాన్ వైయస్సార్ వీరాభిమానిగా రాజశేఖర్ రెడ్డి జయంతి వర్ధంతి వేడుకలు నిర్వహించడం పట్ల ఆయనను అభినందించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ అబ్దుల్ కరీం, కౌన్సిలర్లు బైరు శైలేందర్ గౌడ్, ఎలుగూరి ఇందిరా వీరయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు శనగాని రాంబాబు గౌడ్, సీనియర్ నాయకులు లింగారెడ్డి, ఏలుగూరి రవి, పట్టణ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షులు గౌస్, జాకీర్ ఇమ్రాన్, కత్తి వెంకన్న, ఫయాజ్, నకిరేకంటి సతీష్,కె కె, వేణు, కృష్ణ, అబ్బాస్,, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

## ఊబర్‌లో 3,300 ఉద్యోగాల కోత

రైడ్ హైలింగ్ వ్యాపారంలోకి రోబోటాక్సీల ప్రవేశాన్ని ఎదుర్కొనేందుకు, కొవిడ్-19 మహమ్మారి తర్వాత తన అతి పెద్ద కోతలలో భాగంగా ఊబర్ టెక్నాలజీస్ దాదాపు 3,300 మంది ఉద్యోగులను అంటే 10 శాతం సిబ్బందిని తొలగించనుంది. ఈ కోతల ద్వారా మేనేజ్‌మెంట్ స్థాయిలు సులభతరం అవుతాయని, వేగవంతమైన వృద్ధి సమయంలో నిర్ణయాలు తీసుకోవడంలో సంస్థాగత సంక్లిష్టతను తగ్గిస్తాయని సంస్థ సీఈవో ఖోస్రాషాహి బుధవారం ఉద్యోగులకు రాసిన నోట్‌లో తెలిపారు. కాగా పలు టెక్ ఎగ్జిక్యూటివ్‌ల మాదిరిగా ఖోస్రాషాహి ఈ ఉద్యోగ కోతలకు ఏఐ కారణమని చెప్పలేదు. ఈ నిర్ణయం భవిష్యత్తులో కీలక వృద్ధికి, నూతన ఆవిష్కరణలకు, తిరిగి పెట్టుబడులు పెట్టడానికి అవసరమయ్యే పొదుపును సృష్టిస్తుందని అన్నారు. అమెరికాలో అదిపెద్ద రోబో టాక్సీ ఆపరేటర్ వేమోతో ఉబర్‌కు పోటీ పెరుగుతున్నందున ఉబర్ ఈ నిర్ణయం తీసుకున్నదనే వార్త వినిపిస్తోంది.

# కాంగ్రెస్ 1000 రోజుల విఫల పాలనపై బిఆర్ఎస్ సమరభేరి

- నర్సంపేట అమరవీరుల స్థూపం వద్ద బిఆర్ఎస్ శ్రేణుల నిరసన
- ఆరు గ్యారెంటీలను విస్మరించిన రేవంత్ ప్రభుత్వం: మాజీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి, రాకేష్ రెడ్డి

**నర్సంపేట రూరల్, సెప్టెంబర్ 2 , ప్రజా తీర్పు ప్రతినిధి:**

కాంగ్రెస్ పార్టీఅధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తయినా ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని మండిపడుతూ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు నర్సంపేట పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద బిఆర్ఎస్ శ్రేణులు భారీ నిరసన కార్యక్రమం చేపట్టాయి. ఆరు గ్యారెంటీల అమలు ఎక్కడంటూ ప్రభుత్వంపై మండిపడ్డాయి.ఈ సమరభేరి కార్యక్రమానికి నియోజకవర్గ పరిశీలకులుగా మాజీ శాసనసభ్యులు ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. నియోజకవర్గ నలుమూలల నుండి విచ్చేసిన గులాబీ సైనికులతో నర్సంపేట అమరవీరుల స్థూప ప్రాంగణం గులాబీమయంగా మారింది.

**అతీగతీ లేని డిక్లరేషన్లు మాట మార్చిన మేనిఫెస్టో ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి**

ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఏరు దాటాక తెప్ప తగలేసిన చందంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. అధికార దాహంతో అలవికాని 420 హామీలిచ్చి, నేడు వాటిని అటకెక్కించారని ఆగ్రహం వ్యక్తం చేశారు.మహిళలకు ఆర్థిక సాయం: ప్రతి నెలా రూ.2,500 ఇస్తామన్న హామీ ఏమైంది? పింఛన్లు ఌ విద్యా భరోసా: వృద్ధులు, వితంతువులకు రూ.4,000 పింఛన్, విద్యార్థులకు రూ.5 లక్షల విద్యా భరోసా కార్డులు ఏమయ్యాయి?

?రైతాంగ వంచన: రైతులకు, కౌలు రైతులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని ప్రభుత్వం నెరవేర్చలేదు.

?కేసీఆర్ నాయకత్వంలో రైతుబంధు, రైతుభీమా, 24 గంటల ఉచిత విద్యుత్, ఆసరా పింఛన్లు, కల్యాణలక్ష్మి, మిషన్ భగీరథ వంటి సంక్షేమ పథకాలతో తెలంగాణ బంగారు బాటపడితే, కాంగ్రెస్ తన 1000 రోజుల పాలనలో సంక్షేమాన్ని నీరుగార్చిందని ధ్వజమెత్తారు.




**420 అబద్ధాల కాంగ్రెస్ సర్కార్ కూలిపోవడం ఖాయం ఏనుగుల రాకేష్ రెడ్డి**

రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి మాట్లాడుతూ, వంద తప్పులు పూర్తయ్యాక శిశు పాలుని అంతం ఎలా జరిగిందో, 1000 రోజుల అబద్ధాలు, విధ్వంసకర పాలనతో కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోవడం ఖాయమని జోస్యం చెప్పారు. మూడేళ్ల పాలనలోనే తెలంగాణను 30 ఏళ్లు వెనక్కి నెట్టిన కాంగ్రెస్ వైఫల్యాలను అడుగడుగునా ఎండగట్టడానికి ప్రతీ గులాబీ సైనికుడు కదిలిరావాలని పిలుపునిచ్చారు.

**ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకుల భారీ భాగస్వామ్యం**

ఈ నిరసన కార్యక్రమంలో పిఎస్ఎస్ మాజీ స్టేట్ డైరెక్టర్, మాజీ ఓడీసీఎంఎస్ చైర్మన్, జెడ్పీ మాజీ వైస్ చైర్మన్, జిల్లా నాయకులు, నియోజకవర్గ కోఆర్డినేటర్లు, పట్టణ, మండల పార్టీ అధ్యక్షులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు, పాక్స్ చైర్మన్లు, మాజీ ఎంపీపీలు, మాజీ జెడ్పీటీసీలు, క్లస్టర్ ఇన్‌ఛార్జీలు, కౌన్సిలర్లు, సర్పంచులు, మాజీ సర్పంచులు, క్లస్టర్ బాధ్యులు, అనుబంధ సంఘాల నాయకులు, మహిళా, యువజన విభాగాల ప్రతినిధులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020